వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 28, ఏప్రిల్, 2023 | 16 పేజీలు




# కలెక్టర్‌తో పనేంటి?

2 లో..

ఏడీకి చెప్పేదేంది..?
పైసలిస్తే ఏపనైనా చేసుడే
నిబంధనలు గాలికి..
ఐటిడిఏలో అవినీతి
అనుమతులే లేని రీచ్‌కోసం గ్రామసభ
దళారులతో అక్రమార్కులు కుమ్ముక్కు
మామూళ్ళ కోసం.. అధికారుల మోసం?
ఇసుక అక్రమమాల్లో ఐటిడిఏలో ముదుర్లు

**ప్రభాతవార్త,ములుగుబ్యూరో :** ఏటూర్‌నాగారం ఐటిడిఏలో దీర్ఘకాలికంగా పాతుకుపోయి పనిచేస్తున్న కొందరు అధికారులు అక్రమాలకు పాల్పడుతూ ఉన్నతస్థాయి అధికారులను పక్కదోవ పట్టిస్తున్న పరిస్థితి నెలకొంది. కేవలం పైసలిస్తే ఎలాంటి పనినైనా నిబంధనలు అతిక్రమించి చేయడంలో సిద్ధహస్తులైన అక్రమార్కులు తాజాగా జిల్లాలోని ఓ ఇసుకరీచ్‌కు సంబంధించిన గ్రామసభ నిర్వహణ విషయంలో కలెక్టర్ ఐటిడిఏ పిఓ,మైనింగ్ ఏడిలను సైతం తప్పదోవపట్టించేలా తీసుకున్న నిర్ణయం వివాదాస్పదంగా మారనుంది.

# దండాకారణ్యం వదిలి జనవాసంలోకి



16లో..

పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు దంపతులు
వివరాలు వెల్లడించిన వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్







## మేడారంలో దుండగుల
# కలకలం!

ఛత్తీస్‌ఘడ్ భక్తులను చితకబాధిన వైనం
మద్యం మత్తులో గద్దెల వెనుక భీభత్సం
దాడికి పాల్పడ్డ వేరు వేరు గ్రామలకు చెందిన 11 మంది వ్యక్తులు



2 లో..

**తాడ్వాయి, ప్రభాతవార్త :** గుర్తుతెలియని దుండగులు కొందరు దేవస్థానానికి మొక్కులు తీర్చేందుకు వచ్చిన ఛత్తీస్‌ఘడ్ భక్తులను చితకబాధిన సంఘటన కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన విషయాలు .. మేడారంలోని గద్దెల చుట్టూ దర్శనానికి వచ్చిన భక్తులు వంట వార్పు చేసుకుని భోజనాలు విశ్రమించారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు అక్కడికి వచ్చి మహిళలను, మగవాళ్ళను చితకబాధారు.

# వికలాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించాలి

(మొదటి పేజీ తరువాయి..)

పైసల కోసం ఎలాంటి పాపాలకైనా సిద్ధపడే అవినీతి పరులు ఏటూర్‌నాగారం ఐటిడిఏలో తిష్ఠవేసారు. డబ్బుల కోసం ఉన్నతస్థాయి అధికారులను సైతంవిస్మరిస్తూ వారిని తప్పుదోవపట్టించేలా ఓ అవినీతి బాబు తీసుకుంటున్న నిర్ణయం విమర్శలకు తావిస్తోంది. ములుగుజిల్లా ఏటూర్‌నాగారం ఐటిడిఏ పరిధిలోని వెంకటాపురం మండలంలో ఓ ఇసుక ర్యాంపుకు సంబంధించి గ్రామసభను నిర్వహణకోసం ఐటిడిఏలో తీసుకున్న నిర్ణయం నిబంధనలకు విరుద్ధంగా ఉందనే విమర్శల నేపథ్యంలో ఐటిడిఏలోని ఓ అవినీతిపరుల బాగోతం చర్చనీయంశంగా మారుతోంది. అక్కడ ఉన్నతస్థాయి అధికారిని సైతం తప్పుదోవపట్టించేలా గ్రామసభనిర్వహణ నిర్ణయం ఉందనే అభిప్రాయాలు అవుతున్నాయి.

**బినామీలతో కుమ్ముక్కు:**

వెంకటాపురం మండలం(నూగూరు)లో ఓ ఇసుక రీచ్‌కు సంబంధించిన గ్రామసభ నిర్వహణ వ్యవహారంలో ఐటిడిఏ ద్వారా తీసుకున్న నిర్ణయం అటు కలెక్టర్ అధికారాలను, ఇటు మైనింగ్ ఏడి ప్రమేయాన్ని విస్మరించినట్లుగానే ఉందని చెప్పవచ్చు. ఐటిడిఏలోని అవినీతిబాబు కేవలం బినామీల ప్రయోజనాలకోసం తన పైఅధికారినే తప్పుదోవపట్టించారనే ప్రచారం సాగుతోంది. గ్రామసభ వ్యవహారంలో ఐటిడిఏ ఓ రకంగా కర్రపెత్తనం ప్రదర్శించిందనే భావన ఇక్కడ వ్యక్తమౌతోంది.

**ఇదేం పా(లె)పం..అనుమతులు రాకుండానే**

ఎలాంటి అనుమతులు రాకుండానే సంబందిత ఉన్నతస్థాయి అధికారుల ప్రమేయంలేకుండానే ఇసుకరీచ్ గ్రామసభ నిర్వహణకు సంబందించిన జరిగిన తతంగం వెనక భారీగా ముడుపులు చేతులు మారాయట. ఐటిడిఏ లోని ఓ అవినీతిబాబు కేవలం తన స్వలాభకోసం చేసిన ఈ అడ్డదారివ్యవహారం ఐటిడిఏ పనితీరుని ప్రశ్నార్ధకంలోకి నెట్టేసినట్లుగా కనిపిస్తోంది. నిజానికి ఇసుకరీచ్‌కు సంబందించి అనుమతికోసం దరఖాస్తు చేసుకున్నాక గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్‌శాఖలతోపాటు టిఎస్ఎండిసిలు జాయింట్ ఇన్‌స్పెక్షన్‌చేసి రికమెండ్ చేసాక డిఎల్ఎస్‌సిలో టిఎస్ఎండిసికి అనుమతులు తీసుకోమని ఇన్‌ప్రిన్స్‌పుల్ ఎలాట్‌మెంట్ ఇస్తారు. తర్వాత ఆయా ప్రక్రియల అనంతరం ఇసికి వెలుతోంది. ఇసి వచ్చాక టిఎస్ఎండిసి ఆ నివేదికను ఏడి మైనింగ్‌కు పంపిస్తారు. ఏడి కలెక్టర్‌తో చర్చించి నిబందనల మేరకు ఫైనల్ ఎలాట్‌మెంట్ కోసంగ్రామసభకు సంబందించిన ప్రక్రియ ఏడి మైనింగ్ ద్వారా చేయాల్సి ఉంటోంది. కానీ ఇక్కడ ఎలాంటి డిఎల్ఎస్‌సి లేకున్నా ఇసి రాకున్నా ఏడి కలెక్టర్‌ల ప్రమేయం లేకుండానే ఐటిడిఏ నేరుగా గ్రామసభకు అనుమతులు ఇవ్వడంపై తీవ్రమైన విమర్శలే వస్తున్నాయి. దాదాపు ఉన్నతస్థాయి అధికారులందరినీ పక్కవదోవపట్టించేలా జరిగిన గ్రామసభ నిర్ణయంపై ఇప్పటికే ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి వెల్లినట్లుగా తెలుస్తోంది.

# మేడారంలో దుండగులు కలకలం!

(మొదటి పేజీ తరువాయి..)

భయంతో వణికిపోయి దూరంగా పారిపోయారు. ఇదే అదునుగా భావించిన ఆ 11 మంది వ్యక్తులు వేరు వేరు గ్రామాలకు చెందిన వ్యక్తులు అయినందున మద్యం మత్తులో ట్రాక్టర్ సామాగ్రిని పగులకొట్టారు. చెల్లాచెదురుగా విసిరిపారేసారు. ఈ విషయాన్నంత షాపుల యజమానులు చూడడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. మేడారం గ్రామస్తులు షాపుల యజమానులు అక్కడికి చేరుకుని జరిగిన సంఘటనను చేశారు. ఇంతలోపల తాడ్వాయి పోలీసులు మేడారంకు చేరుకునే సరికే దుండగులు జాతర పరిసరాలలో పారిపోయారు. గద్దెల చుట్టూ పరిశీలించగా ఎవ్వరూ అక్కడ లేకపోవడంతో మేడారం సమీపంలోని నార్లాపూర్ చెక్‌పోస్టు వద్ద ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లుగా తెలపడంతో అక్కడికి చేరుకుని చెట్లలో వెతకసాగారు. చెట్ల సాటుకు దాక్కున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులకు దొరికిపోయారు. వాళ్ళు ఇచ్చిన సమాచారంతో తిరిగి మేడారం చేరుకున్నారు. షాపుల యజమానులకు సమాచారం తెలపడంతో రెడ్డిగూడెం వెళ్ళే రోడ్డుకు చెట్ల కింద ఉన్నట్లుగా తెలియడంతో పోలీసులు అక్కడికి వెళ్ళి కారును పట్టుకున్నారు. చెట్ల సాటుకు దాకున్న 8 మంది పోలీసులకు పట్టుబడ్డారు. వారిని తీసుకుని గద్దెల వద్దకు చేరారు. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన భక్తులను చితకబాధడంతో మెడలకు, కాళ్ళకు, చేతులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయాన్నంత చెప్పమనడంతో 8 మంది దుండగులు దాడికి పాల్పడిన సంఘటన ఉద్దాంతాన్ని పోలీసులకు తెలిపారు. అంతేకాకుండా విసిరిపడేసిన ట్రాక్టర్ సామాగ్రిని పోలీసులు చాకచక్యంగా వెతికి పట్టుకున్నారు. ఛత్తీస్‌ఘడ్ భక్తులకు ఆ సామాగ్రిని అప్పగించారు. మొక్కలు తీర్చుకుని ఛత్తీస్‌ఘడ్‌కు వెళ్ళిపోమని తెలిపారు. 11 మంది దుండగుల్లో ఒకరు పరారీలో ఉన్నారు. మిగతా 10 మందిని పట్టుకుని తాడ్వాయి స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న విలేకర్లు పోలీసులను ఫోన్‌లో వివరణ కోరగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా తమకు తెలియదన్నట్లుగా ట్రైనింగ్ ఎస్సై పట్టించుకోలేదు. ఈ విషయం అంతా షాపుల యజమానులు చెప్పడంతో బయటకు పొక్కింది. ఈ క్రమంలో ఆ 10 మందిని పోలీసులు విచారించినట్లు తెలిసింది. కొత్తూరు గ్రామానికి చెందిన ఒకరు, సిద్ధిపేటకు చెందిన మరో ఇద్దరు, తల్వాయి గ్రామానికి చెందిన మరో ఇద్దరు, మేడారం గ్రామానికి మరొక ముగ్గురు. ఈ 10 మంది ముఠాలో ఉన్నట్లు తెలుస్తుంది.

## భారాస జెండా ఆవిష్కరించిన రాజనాల శ్రీహరి



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని చౌరస్తా సెంటర్ నందు బిఆర్ఎస్ పార్టీ 22వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజనాల శ్రీహరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ రాభోయే రోజుల్లో దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాలని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశ ప్రజల సుభిక్షం కోసం దేశమంతట అమలు చేయాలని అలాగే మంత్రి వర్యులు తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారు. అంతేకాకుండా మంత్రి కేటిఆర్ రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలెపాక ప్రసాద్, బండ్ల సురేందర్, కుంబం శివపటేల్, సోలా విజయ్‌కుమార్, సంజయ్, రామ్, కృష్ణతో పాటు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండి. దావూద్**

**ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండి. దావూద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అకాల వర్షాలకు పంట నష్టపోయిన శివాపురం, గోగుపల్లి, పెద్ద వెంకటాపురం, గ్రామాలలోగల రైతుల పంట పొలాలను సీపిఎం బృంధం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎండి. దావూద్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్సాలకు చేతికి వచ్చిన వరి పొలాలు ఈదురు గాలులతో చెల్లా చెదరై పడిపోవడంతో , పంట కోసి కల్లాలు వేసిన ధాన్యం కూడా నీట మునిగడంతోపాటు ధాన్యం రాలి నేలపాలు కావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారన్నారు. శివాపురం గ్రామానికి చెందిన కన్నెబోయిన సాంబరాజు, పెద్ద వెంకటాపురం గ్రామానికి చెందిన భైరెడ్డి మల్లారెడ్డి పొలం భూమికి చొచ్చుకొని చాపలా పడిపోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రస్తుత వరి పంట రైతులకు మరియు గతంలో మామిడి, మొక్కజొన్న పంటలు వేసి నష్టపోయిన రైతులకు రూ. 10 వేలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతులను సమీకరించి ఆందోలన కార్యక్రమాలు చేపట్టాల్సి వసుత్తందని హెచ్చరించారు. ప్రభుత్వం మాటల గారడి తప్ప ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కన్నెబోయిన సాంబరాజు, భైబోయిన విష్ణు, మోకాల రంజిత్, వంక బాబురావు, నక్కల మధు, వంక పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పార్కిల్స్ సమ్మర్ క్యాంపును పరిశీలించిన ఓఎస్‌డి శ్రీనివాస్

**ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

స్థానిక గిరిజ సంక్షేమ బాలుర స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహిస్తున్న స్పార్కిల్ సమ్మర్ క్యాంపు ఈనెల 22 వ తేదీ నుంచి నిర్వహిస్తున్న నేపథ్యంలో గిరిజన గురుకులాల సంస్థ ఓఎస్‌డి ఎస్. శ్రీనివాస కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రోజుకు నాలుగు క్లాసులు వెస్టర్న్ డ్యాన్స్, ఆర్ట్స్ అండ్ డ్రాయింగ్, కంప్యూటర్ నెట్స్ 360 స్కిల్స్, లైఫ్ స్కిల్స్‌ల ప్రదర్శనలో మొత్తం 6 పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. సోషల్ వెల్ఫేర్ జాకారం, ఏటూర్‌నాగారం, (మల్లంపల్లి), గిరిజన పాఠశాల కాటారం, ములుగు, ఏటూనాగారం, బయ్యారం విద్యార్థుల ప్రదర్శించిన నైపుణ్యతను పరిశీలించారు.

సెలవులలో జరుగుతున్న ఈ క్యాంపులలో మంచి ఉత్సాహంతో విద్యార్థులు పాల్గొనడం వల్ల మంచి నాలెడ్జ్ వస్తుందని బోధకులు మరింత ఉత్సాహంతో విద్యార్థులు ఉండే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ సునీల్, రాజు, శ్రీను, కవిత తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు సిక్తాపట్నాయక్, ప్రావీణ్య**



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

గ్రేటర్ వరంగల్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి నిర్ధేశిత గడువులోగా పూర్తి చేయాలని హన్మకొండ వరంగల్ జిల్లా కలెక్టర్ సీక్తాపట్నాయక్ ప్రావీణ్యలు అధికారులను ఆదేశించారు. గురువారం హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో బలియా, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులతో కలెక్టర్లు సమావేశమై వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో కొనసాగుతున్న చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. జీడబ్ల్యూఎంసీ ద్వారా నిర్వహించే అభివృద్ధి పనులపై వారు సమీక్షిస్తూ గ్రేటర్ వ్యాప్తంగా నాలుగు ప్రాంతాలలో ఒక్కొక్కటికి ఐదు కోట్ల రూపాయల వ్యయంతో మినీ స్టేడియాలు నిర్మించుటకు గాను టెంటర్ ప్రక్రియ పూర్తయినందున వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. బందం చెరువు అభివృద్ధి సుందరీకరణ కొరకు 3.2 కోట్ల రూపాయలు మంజూరి అయి టెండర్ కూడా పూర్తయినందున పనులు చేపట్టాలన్నారు. వేసవిలో గ్రేటర్‌లోని అన్ని ప్రాంతాలలో త్రాగునీరు ప్రతి నీరు సక్రమంగా అందేలా నిత్యం చర్యలు తీసుకుంటూ పర్యవేక్షించాలని నీటి సరఫరా నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మానిటరింగ్ సెల్‌కు వచ్చే లీకేజిలు నీటి సంబంద సమస్యలు, ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరా జరగాలని ఏదైనా ఆటంకం ఏర్పడినచో ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా ఆయా ప్రాంతాలకు నీటి సరఫరా చేయాలన్నారు. ముంపు నివారణ చర్యల్లో భాగంగా మహానగరంలోని నాలుగు ప్రధాన నాలాలైన నయీంనగర్, భద్రకాళి, బొందివాగు, శాఖ రాజకుంటతో పాటు వాటికి అనుసంధానంగా ఉన్న ప్రధాన అంతర్గత నాలాల పూడిక తీత పనులలో వేగం పెంచి వర్షాకాలం ప్రారంభం కాకముందే మే చివరి నాటికి పూర్తి కావాలని ఆదేశించారు. ఈ సమీక్షలో బల్దియా ఎస్ఇలు ప్రవీణ్‌చంద్ర, కృష్ణారావు, కూడా, బల్దియా ఇఈ భీమ్‌రావు, రాజయ్య, ఏసీపీ ప్రకాష్‌రెడ్డి, డీఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతులను ఆదుకోవాలి

**బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పులిసాని రవీందర్**



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 27:**

మండల కేంద్రంలో ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలకి తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా భారతీయ కిసాన్ మోర్చా అధ్యక్షులు రవీందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మండలంలోని సూరారం, ధామెర, దండెపల్లి, గోపాల్‌పూర్ తదితర గ్రామాల్లో పర్యటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దాదాపు వెయ్యిఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు, పంట నష్టంతో పాటు పిడుగు పడి గొర్లు మృత్యువాత పడ్డాయని గొల్ల కురుమ యాదవులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులు పుష్కవెంకటేశ్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బిట్ల లింగయ్య, పల్లెపాటి మధుకర్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# లాకప్‌డెత్‌కు కారకులైన పోలీసులపై హత్య కేసు నమోదు చేయాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
దొంగతనం చేశాడనే నెపంతో ఎరుకల యువకుడైన చిరంజీవిని చిత్రహింసలు గురి చేసి హత్య చేసిన తుకారం గేట్ పోలీసులను ఉద్యోగం నుండి తొలగించి హత్య కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. నిరుపేద ఎరుకుల సమాజిక వర్గానికి చెందిన చిరంజీవిని బైక్ దొంగతనం చేశాడనే నెపంతో స్థానిక పోలీసులమంటూ ఎల్బీనగర్‌లోని భూపేషనగర్ నుండి మంగళవారం మధ్యాహ్నం తుకారం గేట్ పోలీసులు అదుపులోకి తీసుకొని



రాత్రి ఫోన్ చేసి మృతదేహాన్ని తీసుకుపోవాలని బంధువులకు పోలీసులే ఫోన్ చేయడం గమనిస్తే యువకుడిని చంపి సమాచారం ఇచ్చినట్లు అర్థమవుతుందన్నారు. బాధిత కుటుంబ సభ్యులతో సెటిల్మెంట్ చేసుకుందామని చెప్పడం పోలీసు వ్యవస్థకే సిగ్గుచేటన్నారు. చిరంజీవి హత్యపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ముస్లింలను దొంగలుగా ముద్రవేస్తూ మరియమ్మ, ఖాదిర్‌ఖాన్, చిరంజీవిలను తెలంగాణ పోలీసులు పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. బంగారు తెలంగాణలో దళిత గిరిజన మైనార్టీ మహిళల వర్గాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, డివిఎఫ్ జిల్లా నాయకులు గిన్నారపు మైబు, సురేష్, డిబిఎఫ్ జిల్లా నాయకులు గిన్నారపు మైబు, మాదాసి ప్రవీణ్, మంద శ్రీనివాస్, మాస్ రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ మోడల్ పాఠశాలకు అరుదైన అవకాశం



చెన్నారావుపేట, ఏప్రిల్ 27,
ప్రభాతవార్త
మండలంలోని అమీనాబాద్ ప్రభుత్వ పాఠశాలకు జాతీయ స్థాయిలో అరుదైన అవకాశం లభించినట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. ప్రస్తుతం మోడల్ పాఠశాలలో మెరుగైన వసతులు నాణ్యమైన విద్యతో జిల్లాలోనే ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది కాగా మోడల్ పాఠశాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఇటీవలే పిఎంఏ ప్రధానమంత్రి స్కూల్ రైసింగ్ ఇండియా ద్వారా అకాశం వచ్చిందన్నారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా 14వేల పాఠశాలలు ఎంపిక కాగా ఇందులో వరంగల్ జిల్లా నుండి తమ పాఠశాలకు ఏకైక పాఠశాలకు లభించిందన్నారు. ఈ పథకం ద్వారా మెరుగైన సౌకర్యాలు వ్యక్తిగత ల్యాబ్‌లు విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇందుకు సంబందించిన వివరాలను కేంద్ర విద్యాశాఖ మంత్రికి పంపడం జరిగిందన్నారు. త్వరలోనే సుమారు మూడు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు అవుతాయన్నారు. జాతీయ స్థాయిలో పాఠశాలకు ఇలాంటి గుర్తింపు రావడం ఎంతో గర్వకారణమన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి చేయూత



చెన్నారావుపేట, ఏప్రిల్ 27,
ప్రభాతవార్త
ఆటో డ్రైవర్ కుటుంబానికి తోటి మిత్రులు తమవంతు సహాయం అందించారు. మండలంలోని కాల్నాయక్‌తండా గ్రామానికి చెందిన బాదావత్ బద్రు అనే ఆటో డ్రైవర్ వరంగల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు కోనాపురం గ్రామంలోని కాకతీయ ఆటో యూనియన్ కార్మికులు విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమవంతు సహకారంగా బాధిత కుటుంబానికి రూ.20వేలతో పాటు 50కిలోల బియ్యాన్ని అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు ఈసంపెల్లి మహేందర్, ఉపాధ్యక్షులు మట్టిపెల్లి యుగేందర్, కార్యదర్శి జంగిలి శివకోటి, వెల్లె రఘు, బోనాల యాకయ్య, గద్దం సుమన్, జంగిలి రవి, బాబు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ అందజేత

ఖానాపురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
ధర్మారం వద్ద ఆటోలో పోగొట్టుకున్న మొబైల్‌ను గురువారం ఖానాపురం పోలీసులు బాధితునికి అందజేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మారం గ్రామానికి చెందిన కొమ్ము చంద్రమోహన్ ఈ నెల 23వ తేదిన ఆటోలో ఫోన్ పోయినట్లు ధర్మరం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. దీనిపై పోలీసులు ట్రాయింగ్ చేయగా మండలంలోని బుధరావుపేట గ్రామంలో ఉన్నట్లు గుర్తించారు. స్థానిక పోలీసులు బుధరావుపేట గ్రామానికి చెందిన ఆకుల అజయ్ వద్ద మొబైల్‌ను గుర్తించి బాధితునికి మొబైల్‌ను అందించారు. దీంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, సుమన్, ఎర్రయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వాన్ని నివారించేందుకు కంటివెలుగు

దుగ్గొండి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు నిరుపేదలకు వరంలాంటిదని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో గురువారం కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధత్వాన్ని నివారించేందుకు కంటి వెలుగు శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నిరుపేదలు కంటివెలుగు శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకొని కళ్లజోళ్లు తీసుకోవాలన్నారు. అనంతరం కంటి పరీక్షలు చేసి కళ్లజోళ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ తుమ్మలపల్లి మహేందర్, డాక్టర్లు కిరణ్‌రాజ్, విజయ్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనవ మనుగడ కోసం మొక్కలు పెంచాలి

దుగ్గొండి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి కల్పన అన్నారు. మండలంలోని కేశవపురం గ్రామంలో గురువారం పల్లె ప్రకృతి వనం సానిటేషన్ పనులను స్మశానవాటిక డంపింగ్ యార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వర్మి కంపోస్టు తయారి విధానం వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్య పనులపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కలను బాగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, సర్పంచ్ రేవూరి నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు అయ్యే విధంగా చేయాలి



దుగ్గొండి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యే విధంగా చేయాలని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది రిజిస్టర్‌ను పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. న్యూట్రీషన్ గదిని పరిశీలించారు. అనంతరం ఓపి రిజిస్టర్‌ను చూశారు. గర్భిణీ స్త్రీల నమోదు గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తొగర్రాయిలో కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేశారు. రోజు ఎంత మంది కంటి పరీక్షలు చేసుకుంటున్నారో కళ్ల జోళ్లు ఇస్తున్నారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డా.కిరణ్‌రాజ్, సీహెచ్‌వో మేరి, స్టాఫ్‌నర్సు సబిత, హెల్త్ అసిస్టెంట్ రహిమాన్ పాల్గొన్నారు.

## కొమురంభీం విగ్రహానికి నివాళ్లర్పించిన ఐటిడిఎ పివో

నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
పట్టణంలో నూతనంగా ఆవిష్కరించిన ఆదివాసి ఉద్యమ నేత కొమురం భీం విగ్రహాన్ని ఐటిడిఏ పివో అంకిత్ గురువారం సందర్శించి నివాళ్లర్పించారు. ఆయనతో వరంగల్ జిల్లా తుడూం దెబ్బ అధ్యక్షులు గొంది నాగేశ్వర్‌రావు, నర్సంపేట పట్టణ కమిటీ అధ్యక్షులు వాసం కుమారస్వామి, కార్యదర్శి ఈసం స్వామి, మహిళా అధ్యక్షురాలు కోడెం రాణి,ఇరువ చంద్రయ్య, వీరస్వామి, మల్లం అంజయ్య, దొంతి సమయ్యలు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆటోలోని సౌండ్ స్పీకర్ల చాటున

**35 కిలోల గంజాయి తరళింపు**

**- నలుగురు వ్యక్తులు అరెస్టు**




ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
ఆంధ్రప్రదేశ్ నుండి వరంగల్ మీదుగా హైదరాబాద్‌కు అక్రమంగా గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న నలుగురు గంజాయి స్మగ్లర్లను టాస్క్‌ఫోర్సు, కేయూసి పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. నిందితులు పబ్బతి సాగర్, అంగిడి ఉమాశంకర్, భూక్య సునీత, రామీడ్ల చింటు అనే వ్యక్తులు 35 కిలోల గంజాయిని టిఎస్26టిఏ0154 ఆటోలో తరళిస్తున్న క్రమంలో నిందితులతో పాటు వాహనాని, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీన పర్చుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్సు ఏసీపీ డా.జితేందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ కే.శ్రీనివాసరావు, కే.జనార్ధన్‌రెడ్డి, పి.దయాకర్, ఎస్‌ఐలు బి.శరత్‌కుమార్, పి.లవన్‌కుమార్, ఎండి. నిస్సార్, పాషా, ఏఏఓ సుల్తాన్‌పాషా, టాస్క్‌ఫోర్సు హెడ్‌కానిస్టేబుల్స్ అశోక్, స్వర్ణలత, కానిస్టేబుల్లు శ్యామ్‌సుందర్, సురేష్, ప్రభాకర్, రాజేందర్, శ్రీనివాస్, కరుణాకర్, మహబూబ్‌పాషా, నాగరాజు, శ్రావణ్‌కుమార్‌లను అభినందించారు.

## తాటిచెట్టు పై నుండి పడి గీతాకార్మికునికి గాయాలు

దుగ్గొండి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
తాడిచెట్టుపై నుండి గీతాకార్మికుడు గాయాలపాలైన సంఘటన మండలంలోని మల్లంపల్లి గ్రామంలో గురువారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన కక్కెర్ల రాజుగౌడ్ కాలకృత్యాలు



ముగింపుకొని రోజువారిగా తాటివనంకు వెళ్లి తాడిచెట్టు ఎక్కి గెలగీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి క్రిందపటంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరళించారు. గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్, మండల అధ్యక్షుడు తడుక కొమురయ్యగౌడ్, సర్పంచ్‌లు చుక్క రమేష్‌లు పరామర్శించారు.

## మృతుని కుటుంబానికి బొంపెల్లి పరామర్శ



పర్వతగిరి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
పర్వతగిరి మండలం ఎనుగల్లు గ్రామస్తుడు బోమాండ్ల రవీందర్(25) గీసుకొండ వద్ద జరిగిన ప్రమాదంలో మృతిచెందగా ఎంజిఎంలో మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు పరామర్శించారు. అండగా ఉంటామని హామి ఇచ్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పరామర్శించిన వారిలో మాసాని శ్రీనివాస్, నెక్కొండ శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## తాసీల్దార్‌ను కలిసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు విజేందర్ రెడ్డి

మహాముత్తారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



మహాముత్తారం నూతన తాసీల్దార్ శ్రీనివాస్‌ను గురువారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు విజేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకేను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టివి5 శ్రీధర్, నాయకపోడ్ సేవా సమితి జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం, మండల అధ్యక్షుడు రాంనేని వెంకట్రాజం, మధూకర్ రెడ్డి, అచ్చుతరెడ్డి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాటారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, కొయ్యూర్, మహదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాలోల్నిఇ అన్ని గ్రామాలలో నేడు ఉదయం 7గంటల నుండి ఉదయం 10గంటల వరకు 132కేవి కాటారం సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏడిఈ నాగరాజు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు సింగిల్ ఫేస్ సప్లై మాత్రమే ఉంటుందని తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

## సత్యాగ్రహ ధీక్షలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కార్యదర్శి సుగుణ

కాటారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ ధీక్షను నిర్వహించగా కాటారం మాజీ జడ్పీటీసీ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ఆంగోతు సుగుణ పాల్గొన్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. భావి ప్రధాని రాహుల్ గాంధీని అప్రజాస్వామికంగా పార్లమెంట్ మెంబర్‌గా తొలగించినందుకు నిరసనగా రాజీవ్‌గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో పాల్గొన్నట్లు వెల్లడించారు. ధీక్షలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు, నీలం పద్మ, సదాలక్ష్మీ, పి.కవిత, ఆర్ లక్ష్మీ, సుభాషిని, విద్యా, సుగుణ, లక్ష్మీదేవి, సంగీత, కృపారెడ్డి, జిలాని, అనంతలక్ష్మీ, అమృత, అనిత, బంగారు పద్మ, రేవతి, పద్మ, మణిమాల, బ్లాక్ ప్రసిడెంట్‌లు, మండల ప్రసిడెంట్‌లు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

## అనాథ పిల్లలకు జయశంకర్ ఫౌండేషన్ చేయూత

కాటారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



మండ లంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన తల్లిదండ్రులు మృతి చెందడంతో నిరుపేద కుటుంబానికి చెందిన పిట్టల రంజిత్, రాజ్ కుమార్, రష్మిత ముగ్గురు పిల్లలు, వారి ఇల్లు పైకప్పు కూలీపోవడంతో గుడిసెలో ఉంటున్నారు. ఆఅనాథ పిల్లల పరిస్థితి అర్థం చేసుకొని జయశంకర్ ఫౌండేషన్ ఛైర్మన్ అయిలి మారుతి, జిల్లా ఇంచార్జ్ సాంబరాతి పోచన్నలు కలిసి రూ.5వేలు, 25కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. అంతేకాకుండా వారిని చదివిపించి వారి ఇంటిపై కప్పు కూడా బాగు చేయిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్య అతిథులుగా జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ విజయ్ భాస్కర్ రావడం జరిగింది. అలాగే సభ్యులు రాకేష్, నాగరాజు, సంపత్ పాల్గొన్నారు.

# రాత్రి పూట ఇండ్ల నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

**-డిఎల్‌పిఓ సుధీర్ కుమార్**

**-నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు**

కాటారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



మండలంలో రాత్ర పూట అక్రమ కట్టడాలు చేపడితే చర్యలు తప్పవని డిఎల్‌పిఓ సుధీర్ కుమార్ తెలిపారు. గురువారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ సమావేశంలో వివరాలను వెల్లడించారు. రాత్రి పూట మేస్త్రీలు, కూలీలు ఇంటి నిర్మాణం విషయంలో ఇంటి నిర్మాణం అంశంలో పనిచేయకుండా చూసేందుకు టాస్క్‌ఫోర్స్ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇంటి నిర్మాణానికి సంబంధించిన పరికరాలు సరఫరా చేసే దుకాణాదారులతో రాత్రిపూట ఇంటి నిర్మాణం చేయు వారికి పరికరాలు సరఫరా చేయరాదని టాస్క్‌ఫోర్స్ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. కొత్తగా ఇంటి నిర్మాణం చేపడుతున్న ఇంటి నిర్మాణాదారులు పిఓటి యాక్ట్ ప్రకారం నోటీసులు తయారు చేసి జారీ చేయుటకు టాస్క్‌ఫోర్స్ కమిటీ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. రాత్రి పూట పెట్రోలింగ్ చేసే సమయంలో ఎవరైనా అక్రమ కట్టడాలు జరిపినచో ఇతర శాఖల అధికారులతో కలిసి నిరోధక చర్యలు లేదా పనులు ఆపుటకు టాస్క్‌ఫోర్స్ కమిటీ నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సంబంధిత సర్పంచ్‌లు, కార్యదర్శులు, యంపిటీసీలు సమావేశం ఏర్పాటు చేసేందుకు టాస్క్‌ఫోర్స్ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయుటకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా శనివారం మధ్యాహ్నం 3గంటలకు సమావేశం ఏర్పాటు చేయుటకు టాస్క్‌ఫోర్స్ కమిటీ నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈసమావేశంలో డిఎల్‌పిఓ సుధీర్ కుమార్‌తో పాటు తాసీల్దార్ లక్కాకుల జివాకర్ రెడ్డి, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి, కాటారం పంచాయతీ కార్యదర్శి ఈర్నాల ఉమాదేవి పాల్గొన్నారు.

## కూలీల వేతనం పెరిగేలా చర్యలు చేపట్టాలి

**-యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

కాటారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీల రోజువారి వేతనం పెరిగేలా చర్యలు చేపట్టాలని టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులతో సమీక్షించారు. ఈసందర్భంగా యంపిడిఓ కొన్ని సూచనలు చేశారు. కూలీల రేటు ఒకరోజుకు రూ.272 ఉందని, కావున కనీసం ఒక రోజుకు రూ.210 పైగా వచ్చేలా చర్యలు గైకొనాలని చెప్పారు. అలాగే రోజు వారీ కూలీల సంఖ్యను కూడా పెంచాలని, నర్సరీలలో మొక్కలు ఏపుగా పెరిగేలా నీటిని పట్టించాలని సూచనలు చేశారు. సమీక్ష సమావేశంలో క్షేత్ర సహాయకులతో పాటు ఏపిఓ నేరడ వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఈప్రాంత అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

కాటారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

ఈప్రాంత అభివృద్ధి ప్రధాత ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. కాటారం మండలానికి ఆరు కోట్ల పైచిలుకు నిధుల కేటాయించిన ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు అభినందనలు తెలియజేశారు. కాటారం మండలంను అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపి మిగిలిపోయిన చిన్నచిన్న అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు కాటారం మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. అసెంబ్లీలో ప్రస్తావించిన విధంగా కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాల కోసం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకున్నారన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి మిగిలిపోయిన సిసి రోడ్లు సైడ్ డ్రైనేజ్, వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధులు కేటాయించిన శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డితో పాటు ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, సర్పంచ్‌లు రఘురాం నాయక్, జంగిలి నరేష్, అంగజాల అశోక్ కుమార్, కోడి రవి కుమార్, ఆత్మకూరి రాజయ్య, ఎంపిటీసీలు బోడ మమత-నరేష్, రూప-ఓంసింగ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మేడిపల్లి కిరణ్, ప్రధాన కార్యదర్శి కర్క ఉమాశంకర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, కుంభం రమేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు శివ, సాయి, రమేష్, వెంకట్ రాజం, తిరుపతి, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో బాల్య వివాహలను నిర్మూలించాలి

**-చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ సునీల్**

**-బాలల హక్కుల రక్షణపై శిక్షణ కార్యక్రమం**

మహాముత్తారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



బాల్య వివాహలు చేసుకోవడం వలన కలిగిప నష్టాలను చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ సునీల్ వివరించారు. గురువారం బాలల హక్కుల రక్షణ, వారి సమస్యల పరిష్కారంపై చైల్డ్‌లైన్ మండల ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని యత్నారం గ్రామంలో సర్పంచ్ సుగుణ అధ్యక్షతన మండల స్టేక్ హెల్డర్‌లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో సునీల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సునీల్ మాట్లాడుతూ..మండలంలో బాలల హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బడి మానేసిన బాలలు, వీధి బాలలు, అనాథ బాలలు, నిరాధారణకు గురైన బాలల సమాచారాన్ని చైల్డ్‌లైన్ 1098కి అందించాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహలు అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా బాలల హక్కుల రక్షణలో చైల్డ్‌లైన్ 24గంటలు పని చేస్తుందన్నారు. 18సంవత్సరాలు నిండని అమ్మాయిలకు, 21 సంవత్సరాలు నిండని అబ్బాయిలకు వివాహం చేయడం బాల్య వివాహం అవుతుందన్నారు. ఒకవేళ జరిపినట్లయితే రెండు సంవత్సరాలు జైలు శిక్ష అలాగే లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని, బాల్య వివాహల వలన శారీరకంగా మానసికంగా ఎదురయ్యే ఇబ్బందులపై అఘాయిత్యాలు బాల కార్మికులు బడి బయట ఉండే బాలలకు సంబంధించిన వాటిపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో చైల్డ్‌లైన్ మెంబర్స్ చరణ్, భాస్కర్, హేమంత్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన జేసీ వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:

మణుగూరు మండలంలో గురువారం జిల్లా జేసీ కర్నాటి వెంకటేశ్వర్లు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలు బీటీపీఎస్ రైల్వేలైన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులను కలిసి మాట్లాడారు. అనంతరం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు. సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బీటీపీఎస్ రైల్వేలైన్, సీతమ్మ సాగర్ భూనిర్వాసితుల పరిహారం తదితర సమస్యలపైన చర్చించారు. ఈ సమావేశంలో తహసీల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రసుతి ఆసుపత్రిని పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఎలాటి వైద్య సేవలందుతున్నాయి. వైద్య సిబ్బంది ఎలా పని చేస్తున్నారు. ఆసుపత్రిలో రోగులకు ఇచ్చే మందులు చేసే పరీక్షలపై హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ గురువారం ప్రత్యేక్షంగా సందర్శించి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో కలియతిరిగి రోగులకు వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. జనరల్, ఐసియు, మెటర్నటి వార్డు, ఫార్మసి, ఔట్‌పేషెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ తదితర వాటిని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గర్భిణీ బాలింతలతో స్వయంగా మాట్లాడి వైద్య సేవల తీరుపై వారి స్పందనను అడిగి తెలుసుకున్నారు. పలు వార్డులను రికార్డులను క్షున్నంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు ఎక్కువగా పేదలు వస్తుంటారని కావున వారికి నమ్మకైన



వైద్య సేవలను అందించి ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని పెంచాలని ఆసుపత్రి సూపరిండెంట్‌ను ఆదేశించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగానే కాకుండా చుట్టు పక్క జిల్లా ప్రజలకు వస్తారని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది చిత్తశుద్దితో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. సమయ పాలన ప్రతి ఒక్కరు పాటించాలన్నారు.




## తెలంగాణ ఉద్యమకారునికి గణ సన్మానం

రాయపర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఉద్యమకారుడు పనికర మల్లయ్యను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ శాలువాతో గనంగా సన్మానించి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రామ్‌చందర్, గాదె రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుందూరు యాదగిరిరెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందురామ్, పార్టీ నాయకులు మచ్చ సత్యం, బిఆర్ఎస్వీ అధ్యక్షులు సత్తురి నాగరాజు, యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి పార్టీ ముఖ్య నాయకులు బండి లింగన్న, కసరబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా చూడలన్నదే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

**- ఎంపిపి జినుగు అనిమిరెడ్డి**

రాయపర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



రైతులు రాజుగా చూడాలన్నదే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గన్నారం, జేతురాం తండా మైలారం మైలుబునగర్, ఏకేతేతండా, సూర్యతండా, రాగన్నగూడెం, మొరిపిరాల, కాంట్రపల్లి, మురహార్‌పల్లి, కొండూరు గ్రామాలలో ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జడ్పిటిసి కుమార్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దళారులను నమ్మి మోసోవద్దని ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని అమ్ముకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. సీఎం కేసిఆర్ పాలనలో వ్యవసాయం పండుగల మారిందని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావతి నరిసంహనాయక్, రైతుబందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, కోలన్‌పల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకట్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెల్లోజు వెంకటాచారి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, జిల్లా రైతుబందు డైరెక్టర్ మండటి సుదర్శన్‌రెడ్డి, జిల్లా నాయకులురాలు వనజారాణి, సర్పంచ్‌లు క్కుల భాస్కర్, నేతావత్ కిషన్, గారే నర్సయ్య, లేతాకుల సుమతియాదవరెడ్డి, గాదె హేమలత రవీందర్‌రెడ్డి, మూడు రంగమ్మ, మునావత్ అమ్మి, మాంజ్యానాయక్, రెంటాల గోవర్దన్‌రెడ్డి, అనిరెడ్డియాదమ్మ, సుదూల దేవేందర్, కత్ర సరిత రవీందర్‌రెడ్డి, ఎంపిటిసిలు ఐత రాంచందర్, గాడిపల్లి వెంకన్న, చిక్కొండ రజిత వీరాస్వామి, మున్నవత్ వెంకన్న, బిజ్జల సంధ్య సోమన్న, బానోతు శేవ్వత, సుభాష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. ఉస్మాన్, తక్కలపల్లి రవీందర్‌రావు, కుందూరు యాదగిరిరెడ్డి, ఎనగందుల మురళి, మండల రైతుకమిటీ అధ్యక్షులు పారుపాటి సుధాకర్‌రెడ్డి, ఐకెపి నిర్వాహకులు నవల, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలివ్వాలి

**- హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రె బిక్షపతి**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



కాజి పేట మండలం లో రాంపూర్ గ్రామ శివారు నందు సర్వే నెంబర్ 347లో ఐదు ఎకరాల 21 ప్రభుత్వ భూమిలో భూకబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మట్టిని అమ్ముకొని భూమిని ఆక్రమించుకున్నారని అధికారులు వారిపైనే చర్యలు తీసుకొని అట్టి భూమిని సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు. ఈ మేరకు గురువారం పేదలకు పట్టాలు ఇవ్వాలలని కోరుతూ కాజిపేట డిప్యూటి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ పేదలు ఇండ్ల స్థలాలు ఇస్తామని డబుల్‌బెడ్‌రూమ్‌లు కట్టించి వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారని, తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇండ్లు కట్టించడంలో వైఫల్యం చెందడం వల్ల పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన పేదలను గుర్తించి ఆదుకోవాలని కర్రె బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మండల కార్యదర్శి మునిగాల బిక్షపతి, జిల్లా కౌన్సిలర్ సభ్యులు మాలోతు శంకర్, రాసమల్ల దీనా, జ్యోతి, కుమార్, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ



కాలనీల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ఏమాత్రం కృషి చేయడం లేదని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. గురువారం హన్మకొండలోని లోటల్ కాలనీ, శ్రీకృష్ణకాలనీ, మహాత్మజ్యోతిరావుపూలే కాలనీలు స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, స్థానిక కంటెస్టెడ్ కార్పొరేటర్ ఓంప్రకాష్‌యాదవ్ ఇతర నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని విన్నవించారు. కాలనీలు, వెలసి ఏళ్లు గడుస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తమ దుస్థితి బెల్లబుచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర విస్తరణలో కొత్త కొత్త కాలనీలు నగరం చుట్టూ వెలసి ఏళ్లు గడుస్తున్నా ప్రజాప్రతినిదులు కనీసం సౌకర్యాలు అయినా డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా, విద్యుత్, రోడ్ల సౌకర్యాలు కల్పించడంలో విఫలం అయ్యారని అందుకు ఈ కాలనీలు ప్రత్యక్ష సాక్ష్యాలనీ అన్నారు. ప్లాట్ రిజిస్ట్రేషన్, భవన నిర్మాణం పర్మిషన్‌ల కోసం వేలాది రూపాయలు వసూలు చేసే ప్రభుత్వం ప్రజలకు వసతులు కల్పించడంతో మాత్రం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. లోటల్ కాలనీ, కృష్ణకాలనీ, మహాత్మజ్యోతిరావుపూలే కాలనీలు మాత్రం పూర్తిగా నగరం ప్రజలను పూర్తిగా వెలివేసినట్లు ఉందని అన్నారు. స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం స్లంసిటీగా మారుస్తుందని అన్నారు. ఇంత పెద్ద నగరంలోని ఈ కాలనీల్లో చిన్న పిల్లలు, వృద్దులు రోడ్లు సరిగ్గా లేక తెలికపాటి వర్షాలు పడినా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మిషన్ భగీరథ నీల్లు రాష్ట్రం మొత్తం ఇచ్చాం దేశానికే ఆదర్శనం అన్నారు. కాని శ్రీకష్ణ కాలనీ, లోటస్ కాలనీల్లో నీళ్ల సౌకర్యం అసలే లేదని అన్నారు. నగరం చుట్టుపక్కల విస్తరిస్తున్న ప్రతీ కాలనీలో ఇదే దుస్థితి ఉందన్నారు. సీఎం కేసిఆర్ 2014 ఎన్నికల సభలలో ఇంత పెద్ద నగరానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడం దారుణం అని అధికారంలోకి వస్తే మొదట అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కట్టిస్తామని అన్నారు. కానీ 9 ఏళ్ల గడిచినా ముహూర్తం రావడం లేదా అని ఎద్దేవా చేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు నిరింజన్, రవీందర్‌రెడ్డి, భాస్కర్, రవీందర్‌రెడ్డి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యతను సాధించాలి

పర్వతగిరి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పర్వతగిరిలో జరుగుతున్న సమ్మర్ స్పార్క్‌లెస్ క్యాంపు వరంగల్ రీజనల్ కోఆర్డినేటర్ విద్యారాణి సందర్శించి కార్యక్రమాలను పరిశీలించారు. ఆమె బ్రైటర్‌మైండ్ ప్రోగ్రామ్‌లో భాగంగా కళ్లకు గంతలు కట్టుకొని వివిధ వస్తువుల రంగులను పిల్లలు చెప్పడం గమణించారు. అలాగే ఆర్ట్స్, పబ్లిక్ స్పీకింగ్, యాంకరింగ్, క్రాఫ్ట్‌లో భాగంగా పిల్లలు తయారు చేసిన వస్తువులను తిలకించారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు ఎంతో మేలు చేస్తాయని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సెక్రటరీ రోనాల్డ్‌రోస్‌కి పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌లు ఆర్.సమ్మయ్య, పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ చేస్తానని సంపదను దోచుకుంటున్న కేసీఆర్ కుటుంబం

**- మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నెక్కొండ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు స్ఫూర్తి దయాకంగా నర్సంపేట నియోజకవర్గంలో నిర్వహిస్తున్న చేయి చేయి కలుపుదాం దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో కొనసాగుతున్న హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా బుధవారం రాత్రి నెక్కొండ మండలంలోని అజ్మీరామంగతండా గ్రామంలో సంగ్యంతండా మూడు నర్సయ్యతండా కొనకంచతండా, గొల్లగూడెం, బోరింగ్‌తండాలలో యాత్ర సాగింది. ప్రియతమ నాయకులు దొంతి మాధవరెడ్డికి మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి రాగానే మూడు ఎకరాల భూ పంపిణీ చేస్తామని గత ప్రభుత్వాలు ఇచ్చిన భూమిని తీసుకోవడం సిగ్గుచేటు దరణి తీసుకొచ్చి భూములను దొరలకు అప్పగించే కార్యక్రమం నిర్వహిస్తున్న కేసీఆర్, ఇందిరమ్మ ఇండ్లు డబ్బు ఇండ్లు వద్దని డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఏ ఊర్లో కూడా ఇల్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం, ఇంటికో ఉద్యోగం ఇస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఉద్యోగాలు ఇవ్వక పోగా ఇచ్చిన నోటిఫికేషన్లు పేపర్ లీకేజి చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ప్రజలకు మాయ మాటలు చెబుతూ దేశం మీద పడి దోచిడి చేయడానికి టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చిన సీఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వదిలించుకుంటూ మన సమస్యలు పరిష్కారం కావు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఇందిరమ్మ రాజ్యాం తెచ్చుకుంటేనే మన సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లి సుబ్బారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఎఐకెఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజులుగా ఈదురుగాలులతో కురుస్తున్న అకాల వడగండ్ల వర్షాలకు వేలాది ఎకరాలలో రైతులు వేసిన వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, మామిడి పంటలకు భారీ నష్టం వాటిల్లిందని, నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి, వర్షాలకు తడిసిన మొక్కజొన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత ప్రజగతిశీల రైతు సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం అద్దూరి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా కురిసిన అకాల వర్షాల వలన రైతులు వేసిన వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, మామిడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, చేతికందిన పంటంతా అకాల వర్షాల కారణంగా పూర్తిస్థాయిలో ధ్వంసం అయ్యి నీటి పాలు కావడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



వెంటనే ప్రభుత్వం సర్వే నిర్వహించి నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్లం నారాయణ, రాజేందర్, జవహర్‌లాల్, దార లింగన్న, సారంగం, రమేష్, రఘువతి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# భూ కొనుగోలు దారులకు అండగా జనసేనా పార్టీ నాయకులు

నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

భూమి కొనుగోలు చేసి మోసపోయినా పట్టణానికి చెందిన వృద్ధ దంపతులకు జనసేనా పార్టీ డివిజన్ కోఆర్డినేటర్ మేర్గు శివకోటి యాదవ్ అండగా నిలిచారు. పట్టణానికి చెందిన గుండా పుష్పవతి సమ్మయ్య దంపతులు మండలంలో భూమి



కొనుగోలు చేసి మోస పోయామని తమ బంధువులు శివనాథుల భగవాన్, శివ అనే ఇద్దరు అన్నదమ్ములు పట్టణం లోని మల్లంపల్లి రోడ్డులో ఉన్న 130 గజాల భూమిని రూ.10లక్షల 20 వేలకు తమకు విక్రయించారన్నారు. అనుకున్న వాయిదాల ప్రకారం రూ.7లక్షల 20వేలు చెల్లించామని మిగతా మూడు లక్షలు పెద్ద మనుషుల సమక్షంలో 2018 ఆగస్టు 20న చెల్లించినచో రిజిస్ట్రేషన్ చేయించాలని ఒప్పు కున్నారు. కానీ ఆ ఇద్దరు అట్టి భూమిని రిజిస్ట్రేషన్ చేయించకుండా తమకు తమ డబ్బులు మాకు ఇవ్వాలని చెప్పినా పట్టించుకోకుండా మోసం చేశారన్నారు. దీంతో తమకు భూమి అయినా మా డబ్బులు మాకైనా ఇప్పించాలని బాదితులు కోరినట్లు శివకోటి తెలిపారు.

## చెత్తసేకరించి అదనపు ఆదాయాన్ని పొందాలి



నల్లబెల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

నిరుపయోగంగా పడి ఉన్న తడి చెత్తను సేకరించి దాని ద్వారా సేంద్రీయ ఎరువులను తయారు చేసుకొని అదనపు ఆదాయాన్ని పొందవచ్చని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం గ్రామంలో డంపింగ్ యార్డులో తయారైనా సేంద్రీయ ఎరువు జల్లెడ పట్టే కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ఇలా సేంద్రీయ ఎరువులను తయారు చేసి మొక్కలకు వేయడం ద్వారా మొక్కలు ఏపుగా పెరిగి ఫలాలను ఇస్తాయని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయం పంటల్లో సైతం ఈ సేంద్రీయ ఎరువును అవసరమున్న రైతులకు అమ్మడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొంది గ్రామపంచాయతికి వచ్చేలా ప్రణాళికను తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ సేంద్రీయ ఎరువు ఉపయోగపడే విధానాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి విక్రయించాలని తద్వారా గ్రామపంచాయతీకి ఆదాయాన్ని పెంచుకోవచ్చన్నారు. వీరివెంట స్థానిక పంచాయతీ కార్యదర్శి పి.పద్మనాభస్వామి, కంప్యూటర్ ఆపరేటర్ నల్ల మణికంఠ, మల్టీ పర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలి




చెన్నారావుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మే 1న నిర్వహించే కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఎఐకె యూసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. మే 1ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న కార్మిక వేడుకల కరపత్రాలను, వాల్‌పోస్టర్లను చెన్నారావుపేటలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎల్లప్పుడు ఐక్యతను చాటుకోవాలన్నారు. న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం తమవంతు సహకారం ఉంటుందన్నారు. మే 1 నుండి ఏఐటియుసి ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం బాధ్యులు అక్కపెల్లి రమేష్, మండల బాధ్యులు మద్రి సాంబయ్య, గుగులోతు నర్సింహ్, ఎదురబోయిన సాంబయ్య, పిట్టల సుధాకర్, రాజేందర్, కుమారస్వామి, యాకయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఉత్తరయుద్ధాన్ని రాష్ట్రమంతటా అవలంభించాలి

**ఎమ్మెల్యే పెద్దిని అభినందించిన కేటీఆర్**




నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

ఉత్తర యుద్ధం కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఉత్తర యుద్ధం అద్భుతమైన కార్యక్రమం ఇది రాష్ట్రమంతా కొనసాగిదాం. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఉత్తర యుద్ధం కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం రాసి మంత్రి కేటీఆర్ మద్దతును తెలిపారు. రైతులకు మేలు చేసే మంచి కార్యక్రమం. ఉత్తర యుద్ధాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మంత్రి కేటీఆర్ అభినందించారు. మద్దతు తెలుపుతూ కేంద్రానికి ఉత్తరం రాస్తున్న పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు నాయకులు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి పోస్ట్ కార్డులను పంపే ఉత్తర ఉద్యమాన్ని చేపట్టారు. దానికి మద్దతుగా గౌరవ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం కేంద్ర ప్రభుత్వానికి పోస్ట్ కార్డు రాశారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ తీర్మానాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు.

## ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడుదాం

నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడుదామని ఐఎఫ్‌టియు నర్సంపేట డివిజన్ కార్యదర్శి అద్దూరి రాజు పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై, కనీస వేతనాల పెరుగుదల, పని భద్రత, పని గంటల తగ్గింపునకు దేశంలోని కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి అద్దూరి రాజు అన్నారు. గురువారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో 138వ మేడే వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం స్వాతంత్ర్యానికి పూర్వం నుండి పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను, కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు తొత్తులుగా మారి, 44 చట్టాలను సవరణల పేరిట కుదించి, 4 లేబర్ కోడ్‌లుగా మార్చి, కార్మికుల హక్కులను హరించి వేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు దేశంలో నిత్యావసర వస్తువుల ధరలను విచ్చలవిడిగా పెంచుతూ, కార్మికుల జీతాలను పెంచకుండా ఆర్థిక సంక్షోభంలోకి నెడుతూ కార్మిక కుటుంబాల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెట్టేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 8 గంటల పని దినాలను 12 గంటలకు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నర్సంపేట డివిజన్ నాయకులు జవహర్ లాల్, మనోహర్ చారి, రాజేందర్, రాజు, లింగన్న, నారాయణ, కరుణాకర్, అశోక్, విటల్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై చైల్డ్ లైన్ టీం అవగాహన

**బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు**

**చైల్డ్ టీం సభ్యులు జనగాం రాంబాబు**

**సఖీ 181 కేసు వర్కర్ సభ్యులు సాధన, మౌనిక**



**ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని రాంనగర్ తండా, కాశిందేవిపేట, రామారావు పల్లె, కన్నాయిగూడెం గ్రామాలలో ఈజీఎస్ కూలీలకు బాల్య వివాహాలు చట్టం 2006, లైంగిక నేరాల నిరోధక చట్టం 2012 గురించి చైల్డ్ లైన్ టీం సభ్యులు జనగాం రాంబాబు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన పనులు చేస్తున్న కూలీల వద్దకెళ్లి మాట్లాడుతూ గ్రామంలో పిల్లలకు ఎలాంటి సమస్య ఉన్న తెలుసుకొని గ్రామ స్థాయిలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పిల్లల సమస్యలు గుర్తించి వాటి సమస్య పరిరక్షించే విధంగా చూడాలని, పిల్లలపై ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా ఏమైనా వేధింపులకు గురైతే బయటకు చెప్పడానికి ఇబ్బంది పడుతూ సతమతం అవుతారని, అలాంటప్పుడు పిల్లలు చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చేసి సంప్రదించడం ద్వారా సైకాలజీ నిపుణులు పిల్లలకు సరైన మార్గాన్ని చూపుతారని తెలిపారు. బాల్య వివాహాల చట్టం 2006 ప్రకారం చిన్న పిల్లలకు 18 సంవత్సరాలు నిండని పిల్లలకు బాల్య వివాహం చేసినట్లయితే చట్ట ప్రకారం శిక్షించబడతారని పేర్కొన్నారు. బాల్య వివాహాల కారణంగా పిల్లలు బాల్యాన్ని కోల్పోతారని, మాతా శిశువు మరణాలు పెరుగుతాయని తెలిపారు. అలాగే బాల కార్మికుల చట్టం, అక్రమ రవాణా మరియు బాలలపై జరిగే లైంగిక నేరాలు, అత్యాచారాలు చేయడం చట్ట ప్రకారం నేరమని రాంబాబు వివరించారు. పిల్లలకు స్వేచ్ఛగా జీవించే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, పాల్గొనే హక్కు, రక్షణ పొందే హక్కు ఉంటాయని, పిల్లల హక్కులు తల్లిద ండ్రులు తెలుసుకోవాలని కోరారు. మిషన్ వాత్సల్య స్కీం గురించి తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలు, అనాధ పిల్లలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతు చనిపోయిన తల్లి దండ్రుల పిల్లలు ప్రభుత్వ స్కూల్స్ లో చదువుతున్న పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి సఖి 181 కేసు వర్కర్ సాధన మాట్లాడుతూ గృహ హింస మరియు భర్త లైంగిక వేధింపులు, మహిళలపై జరిగే అత్యాచారాలు గురించి అవగాహన కల్పించారు. మౌనిక మాట్లాడుతూ సఖి ద్వారా అందించే సేవల కౌన్సిలింగ్, రక్షణ, న్యాయ సలహా, వసతి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఎస్‌హెచ్‌జి గ్రూపు సభ్యులు, సెర్ప్ సభ్యులు, రైతులు, కూలీలు, ఫీల్డ్ అసిస్టెట్ పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఎన్నిక



**ములుగు రూరల్, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించబడుతున్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం అభివృద్ధి కార్యవర్గ సమావేశాన్ని నేడు విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు రాజన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం బ్రహ్మంగారి ఆలయ నిర్మాణ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లాలోని వివిధ మండలాల నుండి ప్రాంతాల నుండి విశ్వబ్రాహ్మణులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం విశ్వబ్రాహ్మణులు ఆలయ సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆలయానికి కుల సంఘం నాయకులు, ఆలయ అభివృద్ధికి సహకరించాలని, 5 గుంటల స్థలంలో బ్రహ్మంగారి ఆలయాన్ని నిర్మించడానికి విశ్వబ్రాహ్మణ సంఘం ముందుకు వచ్చిందని జిల్లా అధ్యక్షులు రాజన్న సమావవేంలో మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుండి వివిధ పనులపై జిల్లా కేంద్రానికి వచ్చే విశ్వబ్రాహ్మణులకు అనిన రకాల ఏర్పాట్లతో ఆలయ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సంఘం నాయకులతో కలిసి ఆలయ అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. బ్రహ్మంగారి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులుగా 01.ఎలకతుర్తి రాజన్నచారి, 2.కూరెళ్ల రామా రాచారి, 3.చల్లూరి మహేందర్‌చారి, 4. గుంటోజు శంకర్‌చారి, 5.కడివెండి తిరుపతిచారి, 6.బసవోజు మహేష్‌చారి, 7.రెసోజు వేణు గోపాల్‌చారి, 8.బెజ్జంకి రమేష్‌చారి, 9.కందోజు సత్యనారాయణచారి, 10.కందారపు మదుకర్ చారి, 11.చిన్నోజు సూర్యనారాయణచారి, 12.పానుగంటి రాజయ్యచారి, 13.శ్రీమంతుల నరసింహాచారి, 14.రేసుజో శ్రీధర్‌చారి, 15.మడిపోజు మహేష్‌చారి, 16.కూరెళ్ళ సాంబయ్యచారి, 17.కాగితపు శ్రీనివాస్‌చారి, 18.పోలోజు రామ్మూర్తిచారిలను నూతన ఆలయ నిర్మాణానికి అహర్నిశలు శ్రమిస్తానని, ఆలయ అభివృద్ధికి తోడ్పడుతామని, సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# 163వ జాతీయ రహదారిపై భద్రత లేదు.. అధికారులకు బాధ్యత లేదు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** పెట్రోల్ బంక్ ప్రాంతంలో ఫిర్యాదు చేసిన స్పందించని అధికారులు 163వ జాతీయ రహదారిపై ప్రయాణికులకు వాహనదారుకుల భద్రత అధికారులకు బాధ్యత కరువైందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఎవరు ఏం చేసినా ఎలా చేసినా చెల్లుతుంది .. అధికారులు పట్టించుకోరని ధీమాతో ఇష్ట రాజ్యాంగ వివరిస్తున్నారు. మండలంలోని గోవిందరావపేట, పసర గ్రామాల మధ్య రాఘవపట్నం ప్రాంతంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా హైవే నిర్మాణాలు చేపట్టింది. జాతీయ రహదారిని ఆనుకొని బంకు యాజమాన్యం వేసిన ఫుట్ పాత్ టైల్స్ నిర్మాణాలు ఎత్తువంపులుగా మారి నీరు నిలువ ఉండి పలు వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. రాత్రి వేళల్లో ఇవి స్పష్టంగా కనపడకపోవడం అక్కడ వాహనాలు నిలిపి ఉంచడం వల్ల తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా పెట్రోల్ బంకు యాజమాన్యం ఆర్ అండ్ బి రహదారిని దాటి నేషనల్ హైవే వెంట ఫుట్పాత్ నిర్మాణాలు చేపట్టిన ఇప్పటివరకు జాతీయ రహదారి అధికారులు స్పందించిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా 163వ జాతీయ రహదారి అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కన్నా ప్రాణాలు పోకముందే ప్రమాదాలను నివారించాలని ప్రాధేయ పడుతున్నారు. గతంలో 163వ జాతీయ రహదారి డిఈ, ఈఈలకు తెలుపగా వెంటనే స్పందించి ఒకటి రెండు రోజుల్లో సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇచ్చి నేటికి పట్టించుకోకుండా ఉన్నారు. దీంతో అధికారులు బంకు యాజమాన్యంతో ఏమైనా కమిట్ అయ్యారా అనే అనుమానాలు ప్రజల్లోనూ, ప్రయాణికుల్లోనూ సందేహాలు నెలకొన్నాయి. ప్రయాణికులు ప్రజల సందేహాలకు అనుమానాలకు అధికారులు జవాబుదారీగా వ్యవహరించాల్సి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆసలు ఎన్ని రోజులకు ఒకాసరి రహదారిని పరిశీలిస్తారు, నెలలు, సంవత్సరాల తరబడి సమస్యల ఉన్న పట్టించుకోరా!

## డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జంపాల

**ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** నూతనంగా విధుల్లో చేరిన ములుగు డీఎస్పీ రవీందర్‌ను సిపిఐ జిల్లా నాయకులు, రైతు సంఘం నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. డీ ఎస్పీని కలిసి వారిలో సిపిఐ జిల్లా కార్య దర్శి తోట మల్లికారు ్జన్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీం దర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షు డు శ్యాం సుందర్ లు



# ములుగు వార్త

## 10 వేల కిలోమీటర్ల పాదయాత్ర ముగింపు వాల్ పోస్టర్లను ఆవిష్కరణ



**ములుగు రూరల్ ప్రభాతవార్త:** గురువారం ములుగు జిల్లా కేంద్రంలో దళిత శక్తి ప్రొగ్రాం ఆధ్వర్యంలో డాక్టర్ విశారదన్ మహరాజ్ 10 వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా దళిత ప్రొగ్రాం రాష్ట్ర కమిటీ సభ్యులు నెగరకంటి సురేష్ మహారాజ్ హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల రాజ్యస్థాపనకై డాక్టర్ విశారదన్ మహారాజ్ 10వేల కిలోమీటర్లే స్వరాజ్య పాదయాత్ర పోయిన సంవత్సరం మార్చి 15 2022న మొదలై ఏప్రిల్ 30 2023 నాటికి 412 రోజులు 10వేల కిలోమీటర్లు పూర్తి చేసుకుని హైదరాబాద్ ఎల్బీనగర్ కాన్షిరామ్ రణస్థలం సరూర్ నగర్ క్రీడా మైదానం భారీ బహిరంగ సభతో పాదయాత్ర ముగించడం జరుగుతుందని బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, కుల సంఘాల నాయకులు అందరూ పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పాదయాత్ర ముగింపు సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, సాగర్, తరుణ్, ప్రణయ్‌కుమార్ మహారాజులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్**

**ములుగు రూరల్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత రెండు రోజుల క్రితం అకాల వర్షంతో సన్న, చిన్న కారు రైతులు పంట చేతికొచ్చే సమయంలో ఈ వర్షపాతం వల్ల నోటికి అందిన ధాన్యం నీళ్లపాలయేసరికి రైతులు రాత్రింబవళ్ళు కష్టపడి పండించిన పంట చేతికి అంది అందినట్టుగానే నీళ్లపాలు కావడం వల్ల వారి యొక్క బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితిలో రైతులు ఉన్నారని సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్ అన్నారు. ఎవరు కూడా అధైర్య పడకూడదని ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఈ వర్షం వల్ల ఏ రైతు నష్టపోయారో ఆ రైతుకు ఖచ్చితంగా ఆ మండలం, జిల్లా అధికారులు తక్షణమే పంటలను పరిశీలించి నష్టపరిహారం రూపంలో వారిని ఆదుకోవాలని లేనియెడల వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా ఏర్పడే పరిస్థితులు కనబడుతున్నాయని తెలుపుతూ చిన్న సన్న కారు రైతులు ఏడాది కాలం కష్టపడితే వచ్చే ఫలితం కూడా ఈ వర్షం వల్ల పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలై చనిపోయే పరిస్థితిలో చాలా మంది ఉన్నారని,జిల్లా అధికారులు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా ఖచ్చితంగా పంటలను పరిశీలించి వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని తెలిపారు.

## ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవాలి

**ములుగు రూరల్ ప్రభాతవార్త:** ఆధునిక జీవన వ్యవస్థలో అంతరించిపోతున్న ప్రాచీణ దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. గురువారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఎరుకల నాంచారమ్మ పోస్టర్‌ను కమిటీ సభ్యులతో కలిసి తస్లీమా ఆవిష్కరించారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ.. వెంకటాపూర్ మండలం రామంజాపురం గ్రామంలో 800 సంవత్సరాల క్రితం కాకతీయులు నిర్మించిన ఎరుకల నాంచారమ్మ దేవాలయం వెలుగులో లేక కనీసం ఎక్కడ ఉందో తెలియక, దేవాలయ విశిష్టత కనుమరుగవుతుందని అన్నారు. పురాతన దేవాలయల ప్రాముఖ్యతను తెలుసుకుని వాటిని సంరక్షించుకోవాలని తస్లీమా అన్నారు. ఎరుకల నాంచారమ్మ జాతరకు ప్రజలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని తస్లీమా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల నాంచారమ్మ జాతర కమిటీ అధ్యక్షుడు కేతిరి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పల్లకొండ భాస్కర్, కమిటీ సభ్యులు దాసరి గంగయ్య, జేఏసీ అధ్యక్షుడు ముంజాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

### -ఘనంగా ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వై.వి.గణేష్



**ములుగు రూరల్ ప్రభాతవార్త:**
గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రగతి కాలనీలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ములుగు బ్రాంచ్‌ను జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వై.వి.గణేష్, జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రామ్మోహన్‌రెడ్డి లతోకలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర హైదరాబాద్ డిప్యూటీ జోనల్ మేనేజర్ మహ్మద్ షాజీబ్ పాత్రికేయులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర హైదరాబాద్ జోన్‌లో ములుగు జిల్లా కేంద్రంలో 49వ బ్రాంచ్‌గా ప్రారంభించుకున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో 24 జిల్లాలలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఏర్పడిందని మొత్తం భారతదేశ వ్యాప్తంగా 2200 బ్రాంచ్‌లు ఏర్పాటు అయినట్లు తెలిపారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఎండి, సీఈఓ, ఏఎస్ రాజీవ్ ఇప్పటివరకు రూ.4.10 లక్షల కోట్లగా ఉన్న బిజినెస్‌ఖు మునుముందు ఈ వ్యాపారాన్ని మార్చి 2024 నాటికి రూ.5లక్షల కోట్లకు పెంచాలనే లక్ష్యంగా సంస్థ ముందుకెళుతుందని అన్నారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అందరు రిటైలర్స్‌కి తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తుందని, 3 ఈఎమ్ఐలు ఉచితంగా సులభమైన ప్రాసెసింగ్‌తో ఇంటి రుణాలు, బంగారు రుణాలు తక్కువ వడ్డీతో ఇస్తుందని, ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర డిప్యూటీ జోనల్ మేనేజర్ మహ్మద్ షాజీబ్, ఎల్‌డిఎం రాజ్‌కుమార్, బిడిఓ అశోక్‌కుమార్, ములుగు బ్రాంచ్ మేనేజర్ కె.అనూష, వరంగల్ బ్రాంచ్ మేనేజర్ హరీష్‌కుమార్, బ్యాంక్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు అందుకున్న 48 గంటల లోపే పరిష్కారం

### -బాధితునికి రూ.99.999 అప్పగించిన ములుగు జిల్లా సైబర్ క్రైం టీమ్
### -అభినందించిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్



**ములుగు రూరల్ ప్రభాతవార్త:**
ములుగు మండలం కాసిందేవపేట్ గ్రామానికి చెందిన గుంటి శ్రీకాంత్ ప్రైవేట్ ఉద్యోగరీత్యా విఆర్ నగర్ బోరబండ హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. తన యొక్క సిమ్ పనిచేయడం లేదని కొత్త సీమ్ తీసుకున్న శ్రీకాంత్ అదే రోజు తన స్వగ్రామమైన కాసిందేవపేటకు చేరుకున్నాడు. ఒకరోజు గడిచిన యాక్టివేషన్ కాకపోవడంతో ములుగులో గల సంబంధిత స్టోర్‌కి వెళ్లి యాక్టివేషన్ చేయించుకున్నాడు. కొద్ది సేపటికే తన అకౌంట్ నుండి రూ.99,999 బ్యాలన్స్ హీరో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే పేరు గల సంస్థకు బదిలీ అయినట్టు మెసేజ్ రాగా కంగు తిన్న బాధితుడు తన బ్యాలెన్స్ చెక్ చేసుకోగా తన ఖాతా నుండి తన ప్రేమయం లేకుండా మోసపురితంగా నగదు బదిలీ అయినట్టు గ్రహించి వెంటనే ములుగు పోలీస్ స్టేషన్‌కి వచ్చి ఎస్ఐ పవన్‌కుమార్‌కు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ములుగు ఎస్ఐ సైబర్ క్రైం టీంకు ఫిర్యాదును బదిలీ చేశారు. ఫిర్యాదు అందుకున్న సైబర్ క్రైం టీం తక్షణమే తన ఖాతాను ఫ్రీజ్ చేసి బాధితుడు నష్టపోయిన విధానంను తెలుసుకొని తగు విధంగా చర్యలు చేపట్టి 48 గంటలు గడవకముందే రూ.99,999( అక్షరాల తొంబై తొమ్మిది వేల తొమ్మిది వందల తొంబై తొమ్మిది )లను రాబట్టి గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్ చేతుల మీదుగా బాధితునికి అప్పగించడం జరిగింది. ఫిర్యాదు అందుకున్న 48 గంటలలోపే బాధితుడికి డబ్బులు తిరిగి వచ్చేలా కృషిచేసిన సైబర్ క్రైం టీం కానిస్టేబుల్ జహుర్, రహీంలను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్ అభినందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ఎవరూ కూడా అసంబంధిత లింక్‌లను ఓపెన్ చేయకూడదని, ఎవరైన ఎక్కువ డబ్బులు ఆశ చూపి తమ యొక్క వ్యక్తిగత వివరాలైన బ్యాంకు పాస్వర్డ్ లాంటివి అడిగితే తెలియపరచకూడదని, బ్యాంకు సంబంధిత వివరాలను గోప్యంగా ఉంచుకోవాలని, అనుకోని విధంగా ఏవరైనా డబ్బులు పోగొట్టుకుంటే తక్షణమే తమ సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవలసిందిగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాల్వపెల్లి బాధితులకు పరిహారం ఇవ్వాలి

### -చేతికి వచ్చిన చెయ్యి జారి పోయెను
### -వైఎస్సార్‌టీపీ తాడ్వాయి మండల అధ్యక్షులు బాగే నర్సింహులు
### -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆషాడపు మల్లయ్య



**తాడ్వాయి, ప్రభాతవార్త :**
గడిచిన నాలుగు రోజులుగా అకాల వర్షం పడుతూ రాళ్ల వర్షం కురుస్తుంది. మండలంలోని కాటాపురం, బీరెల్లి, లింగాల, కాల్వపెల్లి గ్రామాలలో రాళ్ళ వర్షం కురిసింది. కోతకు వచ్చిన వరిపంట రాళ్ళవర్షంతో నేల కూలింది. 400ల ఎకరాల వరకు గ్రామస్తులు వరిపంట సాగుచేశారు. కోతకు వచ్చిన వరి పంట వర్షానికి తడిసి రాళ్ళు పడడంతో నేలకూలిపోయింది. చేతికందకపోవడంతో మరుసటి రోజు వెళ్ళి రైతులు పరిశీలించారు. ఏ మాత్రం పంట పనికిరాకుండా పోయింది. గ్రామస్తులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సింగిల్ విండో సీనియర్ డైరెక్టర్ ఆషాడపు మల్లయ్య రైతులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. చేతి కష్టం నేలపాలైందని, కూలీ నాలీ చేస్తేనే పూట గడుస్తుందన్నారు. కానీ కూలీ పనులు కాల్వపెల్లిలో లభించడం లేదన్నారు. పంట మొత్తం నష్టపోవడంతో వేలాది రూపాయలు పెట్టి బడిగా పెట్టి పంట సాగు చేస్తే వడగండ్ల వర్షానికి వరిపంట కొట్టుకుపోయిందని అన్నారు. అధికారులు గ్రామాన్ని సందర్శించి కొట్టుకుపోయిన వరిపంటను పరిశీలించాలని అన్నారు. వైఎస్సార్‌టీపీ తాడ్వాయి మండల అధ్యక్షుడు బాగే నర్సింహులు మాట్లాడుతూ .. వడగండ్ల వర్షానికి కాల్వపెల్లి గ్రామంలో పంట కొట్టుకుపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వం వెంటనే అధికారులను పంపించి నష్టపోయిన పంటను సర్వే చేయించి పరిహారం చెల్లించాలని డిమాండ్ చే శారు. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని పటిష్ట చర్యలు చేపట్టి వ్యవసాయ అధికారులను, రెవెన్యూ, అధికారులను పరిశీలించాల్సిందిగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పంట నష్టపోయిన గ్రామాలలో సైతం పరిహారం చెల్లించాలని కోరారు.

# గొర్ల పంపణీ సందర్భంగా అవగాహన



**ములుగు రూరల్ ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ రెండవ విడత సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో పశు వైద్యాధికారి డాక్టర్ నవత ఆధ్వర్యంలో పంపిణీకి సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి లబ్ధిదారులు తమకు సంబంధించిన వాటా ఆన్‌లైన్ ద్వారా చెల్లించవలసిన రూ.43,750, కుల ధ్రువీకరణ, నామిని యొక్క ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ పత్రాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు బైకని సాగర్, భాష బోయిన మాలగాం, బత్తిని ఐలయ్య, బైకని నటరాజ్, బోయిని రాజు, మాదం ఉమామహేశ్వరరావు, పేరబోయిన శ్రీధర్, భూషబోయిన రమేష్, బొల్ల రవి, వంగ కొమురయ్య, బైకని మల్లేష్, సమ్మయ్య, రంజిత్, ఐలోని, శ్రీను, అశోక్, బొంతల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ఘనంగా భగీరథుడి జయంతి

### అసాధ్యమనుకున్న దానిని సుసాధ్యం చేసిన భగీరథుడు
### ములుగు అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్
### బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి ఎస్. లక్ష్మణ్
### జిల్లా యూత్ ఆఫీసర్ వెంకటరమణా చారి



**ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :**
శ్రీ మహర్శి భగీరథుడు జయంతి ములుగు బీసీ సంక్షేమ జిల్లా అధికారి ఎస్. లక్ష్మణ్ ఆధ్వర్యంలో ములుగు సంక్షేమ భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాధ్యమనుకున్న పనిని సుసాధ్యం చేసిన గొప ్ప వ్యక్తి భగీరథుడని ఆయన తెలిపారు. తన తపో శక్తితో పవిత్ర మైన గంగా నదిని స్వర్గం నుండి భూమికి తీసుకువచ్చిన గొప్ప మహర్శి అని ఆయన కొనియాడారు. భగీరథుడి స్పూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చి త్రాగునీటి సౌకర్యం కల్పించాడని ఆయన తెలిపారు. భగీరథుడి కార్యదక్షతను ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీసుకోవాలని, వారి జీవితాల్లో పట్టుదలతో వెలుగులు నింపుకోవాలని ఆయన పేర్కొన్నారు. భగీరథుడి పేరుతో సిఎం కేసిఆర్ రాష్ట్రంలో త్రాగునీటిని అందిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర జిల్లా అధ్యక్షుడు కొడిపాక రవి సగర, సగర జిల్లా కార్యదర్శి కురిమిళ్ల మహేందర్, సగర జిల్లా మహిళా అధ్యక్షురాలు ఏ. స్వరూప, సగర నాయకులు కొడిపాక కట్టయ్య, నర్స య్య, రవిచంద్ర, కె. చిమ్ కుమార్, సిహెచ్ విజయ, రాజమణి, కె. సురక్షిత, అనూష, జిల్లా అధికారులు తుల రవి, డివైఎస్ఓ వెంకటరమణా చారి, ఎస్సీ కార్పోరేషన్ సూపరిండెంట్ నాగేశ్వర్ రావు, సంక్షేమ భవన్ కార్యాలయం సిబ్బంది, బీసీ వెల్ఫేర్ ఉద్యోగులు సరిత, మానస, జీవన్, విజయ్ కుమార్, కె. ఐలయ్య, రేణుక, జి. గోపాల చారి, రత్నాకర్, నాలుగవ తరగతి ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యమే దేశ ప్రగతికి నాంది

### -మహిళలంతా సైనికులు వలే పనిచేస్తేనే కాంగ్రెస్ పార్టీ పటిష్టమవుతుంది
### -డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగా కళ్యాణి



**తాడ్వాయి, ప్రభాతవార్త :**
ఏజెన్సీ ప్రాంతంలోని మహిళలంతా చైతన్యమైతేనే దేశ ప్రగతికి నాంది పలుకుతుందని డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగా కళ్యాణి పిలుపునిచ్చారు. తాడ్వాయి, కామారం, చెన్నబోయినపల్లి, మంగపేట, కన్నాయిగూడెం గ్రామాలలో పర్యటించి మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. ముందస్తు ఎన్నికలు ఆసన్నమైనందున సీతక్కకకు చేదోడు వాదోడుగా నిలిచి కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకుపోవాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తేనే కాంగ్రెస్‌కు ప్రగతి బాటలు పడతాయన్నారు. మగవారితో సమానంగా మహిళలు విశేష కృషి చేస్తూ సేవలందిస్తూ కాంగ్రెస్ పార్టీ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. అంతేకాకుండా గ్రామాలను సందర్శించి మహిళలందరికి కాంగ్రెస్ పార్టీ అందించిన సేవలను అభివృద్ధి పనులను వివరించాలన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను సీతక్క పరిశీలిస్తూ ప్రజలకు చేరువైందని అన్నారు. అదేవిధంగా మహిళలు కూడా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించినప్పుడే ప్రజలు మన నాయకులను అవఘతం చేసుకుంటారని అన్నారు. ముందస్తు ఎన్నికలు ఆసన్నమైనందున ఇప్పటి నుండే గ్రామాలలో పర్యటించాలని అన్నారు.

# కాసుల కోసం బరితెగిస్తున్న కొంతమంది బల్దియా అధికారులు

**- కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో ప్రహారిని కూల్చిన వైనం**

**- సామాన్య ప్రజల బ్రతుకులతో చలగాటం ఆడుతున్న అధికారులు**

**- కాసుల ఇస్తే నో.ఎఫ్‌టిఎల్ నో పర్మిషన్స్ లేకుంటే కూల్చుడే**

**- సమాచారం లేదన్న స్థానిక కార్పొరేటర్**



*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:*

పొట్టచేతపట్టుకొని రాష్ట్రం కాని రాష్ట్రం వచ్చి బ్రతుకుదెరువు కోసం చిరు వ్యాపారంలో పెరుగు, స్వీట్ అమ్ముకుంటూ పైస పైసా కూడబెట్టి గత ఏడు సంవత్సరాల క్రితం గాయత్రి జోషి- అశోక్‌జోషి లేట్, జ్యోతి జోషి- లక్ష్మినారాయణజోషి, అనే వీరు గ్రేటర్ వరంగల్ నగరం 28వ డివిజన్‌లోని 656, 657, 658 గల సర్వే నెంబర్లలో 300 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్లో పర్మిషన్లు అప్లై చేయగా అట్టి స్థలానికి బల్దియా అధికారులు అధికారికంగా ఇంటి నెంబర్ 12-8-250/1/ఈ ను వారు ఇవ్వగా ఆ స్థలం రక్షణ కొరకై యజమానులు ప్రహారిగోడను నిర్మించుకున్నారు. అంతేకాకుండా గత మూడు సంవత్సరాల క్రితం ఇంటి నెంబర్‌పై ఎటువంటి బకాయిలు లేకుండా ఇంటి పన్ను కూడా చెల్లించుకున్నారు. అయినప్పటికి నిర్మించుకున్న ప్రహారిగోడను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు అక్రమంగా కూల్చివేశారని బాదితులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అధికారులు ఆ స్థలం మీద వివిధ రకాల కొర్రీలు చూపెడుతూ పొంతన లేని కారణాలతో నోటిసులు అందించి సమయం కూడా ఇవ్వకుండా కోర్టు వివాదంలో ఉన్నటువంటి స్థలంలోని ప్రహారిగోడను అక్రమంగా కూల్చారని దాదావు 15లక్షల రూపాయలు ఆస్థి నష్టం వాటిల్లిందని నష్ట పరిహారంతో పాటు కోర్టు ఉత్తర్వులను కూడా దిక్కరించిన కొంతమంది గ్రేటర్ మున్సిపల్ అధికారులపై వరంగల్ పోలీస్ కమీషనర్, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు ఇవ్వనున్నట్లు బాదితుడు తెలిపారు. ఇందులో భాగంగా అధికారులను ఎందుకు ఇలా కూల్చారని ప్రశ్నిస్తే ఎఫ్టిఎల్ భూములలో నిర్మాణం చేపట్టారని అందుకే మున్సిపల్ కమీషనర్ ఉత్తర్వుల మేరకు కూల్చడం జరిగిందని సమాదానాన్ని దాటవేశారు. అలాగైతే ఆ ప్రాంతంలోని సర్వే నెంబర్‌ల భూములలో దాదావు 500 నుండి 650 వరకు ఇండ్ల నిర్మాణాలు చేపట్టారని అలా అయితే ఇంటి నెంబర్ ఎలా ఇస్తారు అని ఇచ్చిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. ముఖ్యంగా ఆ ప్రాంతంలోనే దాదావుగా పదుల సంఖ్యలో కొంతమంది అధికారుల కన్ను సన్నెల్లోనే ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాల చేపట్టారని బహిరంగంగా వాబోతున్నారు. ఈ విషయంపై అధికారులకు సమాచారం అందించిన వారికో న్యాయం మాకో న్యాయమా అని అధికారులను ప్రశ్నిస్తున్నారు. డబ్బులు ఇచ్చినంత మాత్రానా నిర్మాణాలు చేపట్టవచ్చా డబ్బులు ఇవ్వకుంటే ఇలా ఇబ్బందులకు గురి చేసి నిర్మించిన వాటిని కూల్చడంపై బాదితులు మండిపడ్డారు. ఈ విషయంపై గురువారం బల్దియా అడీషనల్ కమీషనర్ అనిసూర్ రసీద్‌కు ఫిర్యాదు చేయగా టౌన్‌ప్లానింగ్ విభాగానికి సంబందించిన వివాదం అని అధికారికి మీ ఫిర్యాదు పత్రాన్ని పంపుతామని వారితో మాట్లాడుకోమని సెలవిచ్చారు. సమాచారమే లేదని స్పందించిన స్థానిక కార్పొరేటర్ సదరు బాదితులు జరిగిన ఘటనపై స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ వద్దకు వెళ్లి వారి గోడును వివరించగా మాకు బల్దియా అధికారుల నుండి ఎటువంటి సమాచారం లేదని జరిగిన ఘటనకు నేను ఏమి చేయలేదని జరిగిన ఆస్థి నష్టానికి మేము కూడా చింతిస్తున్నామని ఎటువంటి సమాచారం ఇవ్వని అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ సెలవిచ్చారు. ఏదేమైనప్పటికి ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు తలొగ్గి కొంత మంది గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు సామాన్యుల ఇండ్లు కూల్చివేయడం బాద్యతారాహిత్యం అని ముఖ్యంగా పేద మధ్య తరగతి ప్రజలకు న్యాయం చేయాల్సిన కొంత మంది ప్రజాప్రతినిదులు సైతం అధికారులతో కుమ్మక్కై కాసుల కోసం సామాన్య ప్రజల రక్త జలగాలా పీలుస్తున్నారని బల్దియా అధికారుల తీరుపై గత కొంత కాలంగా బహిరంగ ఆరోపణలు వస్తున్నప్పటికి ఇటు ప్రభుత్వం ఉన్నతాధికారులు పట్టించుకోవడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

## బిఆర్‌ఎస్ ప్లీనరికి హాజరైన ఎంపీ రవిచంద్ర

**ప్రసాదాన్ని అందించిన ఎంపీ రవిచంద్ర**

*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:*



బీఆర్ఎస్ పార్టీ 22వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో జరిగిన ప్లీనరీకి రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హాజరయ్యారు. ఆయన బుదవారం తెల్లవారు జామున తన ధర్మపత్ని విజయలక్ష్మితో కలిసి కలియుగ ఇష్టదైవం అయినా తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రాగానే నేరుగా ప్లీనరి సమావేశం జరిగే తెలంగాణ భవన్‌కు చేరుకొని బిఆర్‌ఎస్ అద్యక్షులు ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఎంపి రవి చంద్రకలిసి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపి తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని అందజేయడం జరిగింది.

## ఎడ్ల బండిపై నుండి పడి రైతు మృతి

*కమలాపూర్ ప్రభాతవార్త ఏప్రిల్ 27:*

వ్యవసాయ భూమిలో పనుల నిమిత్తం ఎడ్ల బండిపై నుండి పడి రైతు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మృతిరాలు భార్య చీరె ఉమ తెలిపిన వివారాల ప్రకారం ఈనెల 24న వ్యవసాయ భూమికి వెల్లే క్రమంలో ఎడ్ల బండిపై నుండి పడడంతో అందుబాటులో ఉన్న తన బంధువు సహాయంతో కారులో హన్మకొండలోని ఓ ప్రైవేట్ హస్పత్రికి తరలించగా రెండు రోజుల చికిత్స అనంరం మృతి చెందాడని తెలిపింది. స్థానిక పోలీసులు విచారణ జరిపి తన భర్త మృతదేహాన్ని అందించి నట్లుగా పేర్కొంది.

## రైతు నాయకుడు సీఎం కేసీఆర్

**నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు**

*ఐనవోలు ప్రభాతవార్త ఏప్రిల్ 27:*



రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతు నాయకుడిగా సీఎం కేసీఆర్ నిలిచారని నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు కొనియాడారు. గురువారం మండలంలోని ఉడుతగూడెం, గర్మిళ్లపల్లి, కక్కిరాలపల్లి గ్రామాల్లో నందనం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో చేయని విధంగా రై తు సంక్షేమానికి, అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తూ దేశానికే ఆదర్శంగా తెలంగాను నిలిపారన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బరిగెల ఆరోగ్యం, గండి మల్లిక, కంజర్ల రమేష్, ఉప సర్పంచ్ బొల్లం ప్రకాష్, ఊట్ల ప్రతాప్ రెడ్డి, రైతు ససకో పడిదల సమ్మారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆకుతోట యాకయ్య, అబ్బాస్ అలీ, సొసైటీ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు బిజెపి అండగా ఉంటుంది

*ఎల్కతుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 27:*

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు బిజెపి అండగా ఉంటుంని బిజెపి నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దండేపల్లి, సూరారం, తదితర గ్రామాల్లో అకాల వర్షాలకు నష్టపోయిన రైతలను బిజెపి శ్రేణులతో కలిసి పర్యటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల గోస పట్టించుకోడానికి సమయం దొరకడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుర్తాడు చిరంజీవి, డా.మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరూరి సమకారంతో నూతన ట్రాన్స్ ఫార్మర్

*మామునూర్ ప్రభాతవార్త ఏప్రిల్ 27:*



వర్ధన్న పేట నియోజకవర్గ ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరూరి సహాయ సహకారంతో నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నా మని తోట శివ తెలిపారు. 43వ డివిజన్ ఆధార్శ నగర్ కాలనీ కి ప్రత్యేకమైన కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ లేక ఇబ్బందులు గాలివానలు పడి నప్పుడు ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులకు ఎమ్మెల్యే అరూరి రమేష్ చొరవ, సహకారంతో కరెంట్ సమస్యలు తలెత్తకుండ జరిగిందని కాలనీ వాసి తోట శివ తెలియజేశారు. ఆధార్శ కాలనీ వాసులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అరూరి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాలనీ పని ని తన పని లాగ భుజాలపై వేసుకొని కరెంట్ పని పూర్తి చేపిచ్చిన తోట శివను, లైన్ మెన్ చారీ, హెల్పర్, సిబ్బందిని కాలనీ వాసులు అభినందించారు.

## బండి సంజయ్ బెయిల్ పిటిషన్ కొట్టివేత

*వరంగల్ క్రైం ప్రభాతవార్త ఏప్రిల్ 27:*



తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌పై వరంగల్ పోలీసులు వేసిన బెయిల్ పిటిషన్ గురువారం 4వ అదనపు మొదటి జూనియర్ సివిల్ జడ్జి మట్ట సునీత సమక్షంలో బీజేపీ లీగల్ సెల్ న్యాయవాదికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ మధ్య వాదనలు జరిగాయి. బండి సంజయ్ తరుపున న్యాయవాది ఎల్. రవిచంద్రన్ హైకోర్టు న్యాయవాది వినిపించిన వాదనలు ప్రభుత్వ తరుపున న్యాయవాది వినిపించిన వాదనలు విన్న గౌరవ న్యాయస్థానం ఇరుపక్షాల న్యాయవాధుల వాదనల అనంతరం పోలీసులు వేసిన పిటిషన్ కొట్టివేసింది.

## దళిత హక్కుల పోరాట సమితి మండల ప్రథమ మహాసభ

*ఎల్కతుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 27:*

మండల కేంద్రంలో నిర్వహించ నున్న జిల్లా దళిత హక్కుల పోరాట సమితి మండల ప్రథమ మహా సభను విజయవంతం చేయాలనీ కో కన్వీనర్ నిమ్మల మనోహర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాతడుతూ ఈ మహాసభకు దళిత హక్కుల పోరాట సమితి రష్ట ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కర్రే బిక్షపతి హాజరు అవుతారని తెలిపారు. ఈ మహాసభ ముఖ్య ఉద్దేశం తెలంగాణ రాష్టం ఏర్పడి దాదాపు 9సంవత్సరాలు గడుస్తున్న దళితులకు ఇచ్చిన హామీలు దళితులకు మూడు ఎకరాల భూమి దళితులపై దాడుత కుల వివక్షత మొదలగు హామీల గూర్చి సభలో మాట్లాడవలసి ఉంటుదని విద్యార్థులు యువకులు మేధావులు ఉద్యమకారులు కుల సంఘ నాయకులు హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు.



జనగామ వార్త

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

**-అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్**



**లింగాలఘణపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**
కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అన్నారు. లింగాలఘణపురం మండలం కుందారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం తేమశాతం చూసి ధాన్యం కొనుగోలు చేసి ఆన్‌లైన్ ప్రొక్యూట్‌మెంట్ మేనేజ్మెంట్ సిస్టమ్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. మళ్లీ వడగండ్ల వాన రానున్న నేపథ్యంలో కేంద్రా లలో తగిన ఏర్పాట్లు చేయాలని రైతులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి రిజిస్టర్‌లో నమోదు చేసిన ఆయన తనిఖీ చేశారు. అనంతరం నేలపోగుల గ్రామంలో నర్సరీ తనిఖీ చేశారు. గ్రామంలో పారిశుధ్యం పల్లెప్రకృతి వనాలు, వైకుంఠధామాలు సెగ్రిగేషన్ షెడ్ క్రమం తప్పకుండా నిర్వహించాలని గ్రామస్థాయిలో నిర్వహించబడే అన్ని పనులు సమయానుకూలంగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో ఆయన వెంట డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.రాంరెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి ఎం.రోజా రాణి, డీఎం సివిల్ సప్లయ్ సంధ్యారాణి, డీసీవో కిరణ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే



**కొడకండ్ల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**
మండలంలోని రామవరం గ్రామంలో రైతు వేదికనందు గురువారం అంగన్‌వాడీ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే మండలస్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈజీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అందె యాకయ్య, సర్పంచ్ శిరీష మాట్లాడుతూ బాల్యదశలో చిన్నారుల ఆటపాటలతో విద్యను అభ్యసించి అంగన్‌వాడీ సెంటర్‌లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తిచేసుకుని వెళ్తున్న చిన్నారులకు పట్టభద్రులను చేసి గ్రాడ్యుయేషన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాయక్ మాట్లాడుతూ అంగన్‌వాడి సెంటర్‌లో పిల్లలకు అందుతున్న సేవలు మరువలేనివని, బాల్యం నుంచే చిన్నారులకు మంచి అలవాట్లు ఆరోగ్యంతో ఉండాల్సిన అలవాట్లను నేర్పించాల్సిన అవసరం అంగన్‌వాడీ టీచర్ల పాత్ర ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో జనగామ ఏసీడీపీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు సరళ మాట్లాడారు. కార్యక్రమంలోఎంపటీసీ మణెమ్మ, డాక్టర్‌ర ఆజు, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సోమయ్య, సఖి సెంటర్ జ్యోతి, కార్యదర్శి నాగమణి, ఏపీవో కుమారస్వామి, అంగన్‌వాడీ టీచర్లు సునీత, మంగ, సరస్వతి, రజిత, రేణుక, ఏఎన్‌ఎంలు ఎలీషా, అరుణ, ఆశాలు,గర్భిణీ బాలింతలు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# నన్ను సస్పెండ్‌చేసే స్థాయి వారికిలేదు..!

**- మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
కాంగ్రెస్‌పార్టీ నుంచి తనను సస్పెండ్ చేసే స్థాయి స్థానిక నేతలకు లేదని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం జనగామలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది మతిలేని నాయకులు, కాంగ్రెస్‌పార్టీ జనగామ వర్కింగ్‌ప్రెసిడెంట్ లింగాజీతోపాటు స్థానిక నేతలు పార్టీకి తాను చేస్తున్న సేవలను ఓర్వలేక తనపై తప్పుడు ప్రచారాలు చేస్తూ పార్టీకి తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. వీరు స్థానిక ప్రజా సమస్యలను పక్కనపెట్టి రైతుల సమస్యలను పట్టించుకోకపోవడంతోపాటు పార్టీలో పదవులకోసం మాత్రమే తిరుగుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే అణగారిన వర్గాలకు ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలిసేవిధంగా చాలా స్పష్టంగా పార్టీ సేవలను గడప గడపకు తీసుకెళ్లడం తనతోనే సాధ్యమవుతుందని, నిద్రహారాలు మాని రైతుల సమస్యలపై పోరాడుతున్న తనపై తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని అంటూ తనను సస్పెండ్ చేశామని లేఖ విడుదల చేసిన వారందరూ కూడా ఎర్రగడ్డ ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా రెండుసార్లు పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తిపట్ల వారు అనుసరిస్తున్న విధానం చాలా బాధాకరమని ఆయన అన్నారు. గతంలో జనగామ నుంచి పోటీచేసిన నాయకుడు ఒక్క హైదరాబాద్ సిటీకే పరిమితమైన పొన్నాల లక్ష్మయ్య కొద్దిరోజులుగా జనగామ జిల్లాలో వడగండ్ల వానతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నా రైతుల సమస్యలు పట్టకుండా అలావచ్చి ఇలా వెళ్లారని వారి తీరుపట్ల అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో చారబుడ్ల రాందయకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ కంచరాములు, సిద్దారెడ్డి, డీసీసీ కార్యదర్శి గంగంనర్సింహారెడ్డి, లింగాల నర్సిరెడ్డి, ఆలేటి సిద్దిరాములు, మోటె శ్రీనివాస్, సుంకరి శ్రీనివాస్, బొట్ల నర్సింగరావు, జాయమల్లేశం, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో వివరాలు సేకరిస్తున్న ఏఈవోలు



**బచ్చన్నపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**
ఇటీవల అకాల వర్షాలకు జరిగిన పంటనష్టంపై పలు రకాల వివరాలను సేకరిస్తూ ఏఈవోలు క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నారని మండల వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఓ రైతు క్షేత్రంలో క్షేత్రస్థాయిలో పంటనష్టాన్ని పరిశీలించారు. పలు అంశాలతో పంటనష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నారు. రైతుపేరు, తండ్రిపేరు, సోషల్‌స్టేటస్, గ్రామం, మండలం, వేసిన పంట జరిగిన పంటనష్టం సర్వేనంబర్, ఎంతశాతం పంట నష్టం జరిగిందా..? అంతకంటే ఎక్కువా అనే వివరాలను నమోదు చేస్తున్నారు. అలాగే నీటి వసతి ఉందా.. వర్షాధారమా.. బ్యాంక్ అకౌంట్ నంబరన, బ్యాంక్, బ్రాంచ్, ఆధార్‌నంబర్, భూమి ఉన్నా రైతా కౌలురైతా అన్ని వివరాలను ఏఈవోలు సేకరిస్తున్నారు. మండలంలో పంటనష్టం జరిగిన ప్రాంతాల్లో ఏఈవోలు చేపట్టిన సర్వే నివేదికలను సంబంధిత అధికారులకు అందించనున్నారు.

# కాంగ్రెస్ నుంచి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సస్పెండ్..!

**- కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
కాంగ్రెస్‌పార్టీ తీసుకున్నటువంటి నిర్ణయాలను ఉల్లంఘిస్తూ పార్టీని విస్మరిస్తూ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీనుంచి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దుచేయడం జరిగిందని వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్‌పల్లి లింగాజీ తెలిపారు. గురువారం జనగామలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, మాజీ కౌన్సిలర్ ధర్మపురిశ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సమయంలో పార్టీలు మారే అలవాటు ఉన్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి 2004లో టీఆర్ఎస్‌పార్టీ, 2010లో వైఎస్ఆర్‌సీపీ, 2014లో బీజేపీ, 2018లో బీజేపీ నుంచి కాంగ్రెస్‌పార్టీలో చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గత కొంతకాలంగా పార్టీ తీసుకున్న నిర్ణయాలను ఉల్లంఘిస్తు పార్టీ నాయకత్వాన్ని విస్మరిస్తు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నందున పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినందున నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీకి తీవ్ర నష్టం కలుగుతున్నందున రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ సంఘానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అనేక ఫిర్యాదులు అందినందున రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం ఎన్నోమార్లు కొమ్మూరిని హెచ్చరించినా తీరు మారకపోవడంతో 2023 డిసెంబర్‌లో రానున్న సార్వత్రిక ఎన్నికల ముందు పార్టీ మారే ఆలోచన ఉన్నట్లు అధిష్టానం దృష్టిలో ఉంచుకుని జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్ణయం మేరకు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దుచేసినట్లు తెలిపారు. సమావేశంలో జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు బడికె ఇందిర, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు లొక్కుంట్ల ప్రవీణ్, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు సంపత్‌నాయక్, మైనార్టీ సెల్ జిల్లానాయకులు జాఫర్‌షరీఫ్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి సత్యనారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొన్నె మహేందర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ పట్టణ మజీద్, కార్యదర్శి అజామ్, ఎండి.ఫయాజ్ పాల్గొన్నారు.

# మే డేను జయప్రదం చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**
మే డేను జయప్రదం చేయాలని కేయూలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులందరికి కనీస వేతన చట్టం జీవో 63ని వెంటనే అమలు చేయాలని కేయూ సీఐటీయు ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్ అన్నారు. గురువారం ఆల్ యూనివర్శిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూని యన్ సీఐటీయు కేయూ కమిటీ అధ్యక్షులు ఆకుతోట రామచందర్ , ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఉద్యోగుల సమసనయలపై సుదీర్ఘంగా చర్చించారు. దీంతోపాటు మేడేను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆల్ యూనివర్శిటీస్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి, ఉపాధ్యక్షులు చిరంజీవి హాజర య్యారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ ఉద్యోగ కార్మికులకు కనీస వేతన చట్టం జీవో 63ని వెంటనే అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ కారినమక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో కేయూ కమిటీ బాధ్యులు పల్లంరాజు, సంఘాల రాజు, మొగిలి, రాజేందర్, గజరాజు, మధు, సంగాల శ్రీనివాస్, శోభ, సందీప్, కృష్ణ, నయీమ్ పాల్గొన్నారు.

# మన ఊరు-మనబడి పనులను వెంటనే పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ
మన ఊరు-మనబడి కార్యక్రమం లో చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి, పంచాయతీ ఆర్ అండ్ బి ఇరిగేషన్, ఈఈ సంబంధిత విభాగాల సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన వివిధ పనులు కాంపౌండ్ వాల్స్, క్లాస్ రూమ్ నిర్మాణం, పెయింటింగ్, డైనింగ్‌హాల్, మరుగుదొడ్లు, బ్లాక్ బోర్డ్స్, గార్డెనింగ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, తదితర 12రకాల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పిల్లలు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు సాగించుటకు ఈ పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని పాఠశాలలో జరుగుతున్న సివిల్ వర్క్‌లు పనులను వెంటవెంటనే పూర్తి చేయుటకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పనులను ప్రతిరోజు పరిశీలించాలని అట్టి నివేదికలు తనకు సమర్పించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, పంచాయతీరాజ్ ఇరిగేషన్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు చంద్రశేఖర్, హుస్సేన్, పల్లంరాజు, మన ఊరు మనబడి ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



# పాలకుర్తి వార్త

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :
మండలంలోని శివునిపల్లి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంధ్యారాణి అధ్యక్షతన అంగన్‌వాడీ స్కూల్ డే కార్యక్రమం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీటీసీ గుర్రం రాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణీలకు, చిన్నారులకు, బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం పిల్లల సమగ్రాభివృద్ధి పరిశీలన పత్రం, ప్రగతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్, వార్డుసభ్యుడు బూర్ల విష్ణు, గ్రామ కోఆప్షన్ సభ్యుడు ఎండి.దస్తగిరి, యంజాల ప్రభాకర్, అంగన్‌వాడీ టీచర్లు తంగళ్లపల్లి అనురాధ, ఉపేంద్ర,సరోజ, శోభ, అరుణ, స్వరూప, పిల్లలు పాల్గొన్నారు.

## బట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయాలి

బచ్చన్నపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :



కాంగ్రెస్‌పార్టీ శాసనసభ పక్షనేత బట్టివిక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రను కాంగ్రెస్ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలోని తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం నుంచి ప్రారంభం కానున్న కాంగ్రెస్‌పార్టీ శాసనసభ పక్షనేత భట్టివిక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో మండలంలోని కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్నిగ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కమిటీల సభ్యులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తప్పకుండా పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## కుక్కల దాడిలో వృద్ధురాలికి తీవ్రగాయాలు

జనగామ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :



కుక్కల దాడులలో వృద్ధురాలికి తీవ్రగాయాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఈ సంఘటనపై వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాకేంద్రంలోని గిర్నిగడ్డకు చెందిన చేగుళ్లపుష్ప ఇంట్లో పడుకున్న సమయంలో కుక్కలు దాడికి పాల్పడ్డాయి. ఘటనలో పుష్పను వృద్ధురాలు తీవ్రంగా గాయపడగా స్థానిక వెటర్నరీ వైద్యులు ఎర్ర జోసెఫ్ పుష్పకు ప్రాథమిక చికిత్సలు అందించారు. ఇదిలా ఉండగా పుష్పకు కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో ఆమెను పట్టించుకునే వారు ఎవరూ లేరని స్థానికులు చెబుతున్నారు. జనగామ కుక్కల దాడులు విపరీతంగా జరుగుతున్న మున్సిపల్ అధికారులు ఏమాత్రం స్పందించడం లేదని మున్సిపల్ అధికారుల తీరును విమర్శిస్తూ వెంటనే కుక్కలను తరిమివేయాలని డిమాండ్ చేశారు.

## కంటివెలుగును ప్రారంభించిన ఎంపీపీ

దేవరుప్పుల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలంలోని పొట్టి గుట్టతండా గ్రామపంచాయతీలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటితో బాధపడే ప్రతీ ఒక్కరికి ఇది ఒక సదవకాశమని ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఎంపీపీ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శంకర్‌నాయక్, ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అజ్మీర పార్వతిరమేష్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజకవృత్తిదారుల సంఘం గోడపత్రిక ఆవిష్కరణ



బచ్చన్నపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :
తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడవ మహాసభల గోడపత్రికను మండలంలోని కేసిరెడ్డిపల్లిలో ఆవిష్కరించారు. గురువారం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడో మహాసభలు ఈనెల 29,30తేదీలలో జనగామలో వైష్ణవి గార్డెన్‌లో జరుగు మహాసభలు జయప్రదం చేయాలని మండల కన్వీనర్ మిన్నెలాపురం ఎల్లయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మిన్నెలాపురం కనకయ్య, ఎం.లక్ష్మయ్య, ఎం.చెన్నయ్య, ఎం.పరశరాములు, పి.భిక్షపతి, ఎం.యాదగిరి, ఎం.గాలమ్మ, ఎం.పద్మ, ఎం.సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తీసుకుంటాం రైతులు అధైర్యపడవద్దు

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :
ధాన్యం సేకరణలో ఆలస్యమైనా ధాన్యాన్ని తీసుకుంటామని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా ధాన్యం తడిసిపోతుందని రైతులు ఏమాత్రం ఆందోళన చెందవద్దని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ ధాన్యం కాంటా వేయడంలో, రవాణాలో కొంత జాప్యం జరిగినప్పటికీ చివరి గింజ వరకు తీసుకుంటామని తెలిపారు. తడిసిన ధాన్యంతో సహాయ ప్రతి గింజను తీసుకుని రైతులకు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తామని వెంకన్న తెలియచేశారు.

## ఎమ్మెల్యే సహకారంతోనే రోడ్డు మంజూరు

చెన్నారావుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతోనే తమ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరి అయినట్లు మండలంలోని బోడమాణిక్యతండా గ్రామ సర్పంచ్ బోడ ఆనంద్ అన్నారు. గ్రామంలో ఇటీవల బీటీ రోడ్డు నిర్మాణం మంజూరి అయింది. ఈ మేరకు ఎమ్మెల్యే ఆదేశాలతో సర్పంచ్ ఆదేశాలతో రోడ్డుకు ఎరువైపుల ఫ్రెంచ్ పనులు గురువారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా అభివృద్ధికి దూరంగా ఉన్న గిరిజన తండాలకు తెలంగాణ ప్రభుత్వంలో మహర్దశ వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాతంగి కొమురయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కొంగర దర్గయ్య, జవహర్‌లాల్, బోడ అరుణ్‌కుమార్, బోడ పంతులు, కేశపాక యాకయ్య, బోడ రాజన్న, రాకేష్, శంకర్, దేవ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి ఆంజనేయస్వామి ప్రతిష్ఠ మహోత్సవాలు



జఫర్‌గడ్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :
జఫర్‌గడ్ మండలకేంద్రంలోని వడ్డేగూడెం గ్రామంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు అభయాంజనేయస్వామి ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ శుక్రవారం రోజున గణపతి పూజ అఖండ దీపారాధన, మండప ఆరాధన యాగశాల ప్రవేశం, శనివారం జలధివాసం, యజ్ఞదీప కార్యక్రమాలు, సాయంత్రం దాన్యదివాసం పుష్పనివాసం, అన్నదివాసం, సయ్యాధివాసం, ఆదివారం రోజున ఉదయం పూజా కార్యక్రమాలు 11గంటలకు యంత్రప్రతిష్ఠ స్వామివారి బీజాక్షర సంపుటి పూర్ణాహుతి, దిష్టికుంభాలు, కుంభాభిషేకం, సర్వదర్శనాలు అదేవిధంగా శనివారం రోజున గ్రామంలో స్వామివారి ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాకుండా ఆదివారం రోజున ప్రతీ ఇంట్లో అందరూ తప్పనిసరిగా మామిడి తోరణాలతో అలంకరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజలందరు పాల్గొని స్వామివారి కృపను పొందాలని కోరారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## దీక్ష చేపట్టిన వారికి అన్నదానం

భూపాలపల్లి, ఎప్రిల్27, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని సుభాస్‌కాలనీ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో హనుమాన్ దీక్ష పరులకు గురువారం ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ హైమావతికృష్ణప్రసాద్ దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి మాదవి శ్రీనివాసరావు దంపతులు ప్రారంభించగా మచ్చ సారయ్య, వంగల మోహనచారి, మాయ సమ్మయ్య, బడితెల సమ్మయ్య, భూక్య శ్రీరాం, దేవరకొండ మదు తదితరులు పాల్గోన్నారు.

## దెబ్బతిన్న పంటల పరిశీలన

భూపాలపల్లి, ఎప్రిల్27, ప్రభాతవార్త



ఇటివల కురిసిన అకాల వర్షం మూలంగా దెబ్బతిన్న పంటలను 7200 తీన్మార్ మల్లన్న టీం జిల్లా అద్యక్షుడు రవి పటేల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను కలసి ధైర్యంగా ఉండాలని కోరారు. అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం వడగండ్ల వాన కురిసిన సమయంలో సీఎం కేసిఆర్ ఎకరాకు 10 వేల చొప్పున చెల్లిస్తామని ప్రకటించి నేటి వరకు రైతులకు అందజేయలేదన్నారు. గత రెండు రోజుల క్రితం మరో మారు అకాల వర్షం కురవటం వలన వేలాది ఎకరాల పంట నష్టం జరిగి రైతులు అర్ధికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఫసల్ భీమా పధకంను అమలు చేయాలని, వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టంపై అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొనగంటి రాజు, ఇనగాల ప్రణయ్‌రాజ్, గండు కరుణాకర్, ముదస్తు వంశీ, అంబాల హరీష్ పాల్గోన్నారు.

## కారోబర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి

గణపురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిత్యం ప్రజలతో మమేకమవుతూ గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న కారోబర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ వెంటనే పరిష్కరించాలని కారోబర్ల సంఘం మండల అధ్యక్షుడు చెప్పాల వేణు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని కోగటుళ్లలో మండల కారోబర్లు సమావేశమై ఛలో హైదరాబాద్ కార్యాక్రమానికి తరలి వెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కారోబర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన పేస్కేల్ అందించి పారిశుద్ధ్య కార్మికులకు కూడా రూ.15,500వేతనం ప్రభుత్వం అందించాలని కోరారు. కార్యదర్శి దెబ్బట గట్టయ్య, కోశాధికారి పొదిల్ల శివశంకర్, సభ్యులు మద్దెల రాజు, జీడీ శివుడు, చిలుక రంజిత్, తుమ్మల రమేష్, పెద్దపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ భూముల సర్వేను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**-భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేక కార్యచరణ అమలు**

**-మినీ స్టేడియం ఏర్పాటు కోసం స్థలం పరిశీలన**



చిట్యాల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యచరణను రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. మండలంలోని నైన్‌పాక, చైన్‌పాక, గోపాలపురం, ముచినిపర్తి, జడల్‌పేట, ఒడితల, వెంచరామి, దూతుపల్లి గ్రామాలలో భూసమస్యలు పేరుకుపోయాయయని తెలిపారు. వీటి సమస్యల సాధన కోసం ముగ్గురు సర్వేయర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. రెండు మాసాల్లో సమగ్రమైన సర్వేను నిర్వహించి భూసమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సర్వేయర్ హరీష్ ఉన్నఫలంగా తప్పుకున్నట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. జిల్లా అధికారులతో మాట్లాడిన కలెక్టర్ ముగ్గురు సర్వేయర్లను కేటాయించాలని తెలిపారు. జూన్ నాటికి పూర్తి సర్వే నివేదికలను అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మండలకేంద్రంలో 63సర్వే నంబర్‌లో ఏర్పాటు చేయనున్న మినీ స్టేడియం స్థలాన్ని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. 63సర్వే నంబర్‌లోని స్థలం యోగ్యంగా లేదని, 60, 61 సర్వే నంబర్‌లలోని భూములను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని తాసీల్దార్ సుమన్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట జడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపిపి దారు వినోద-వీరారెడ్డి, జిల్లా క్రీగా అధికారిని బుర్ర సునీత, సర్పంచ్ పూర్ణచందర్ రావు, ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, ఆర్ఐ రాజు, ఎంపిటీసీ కట్కూరి పద్మ-నరేందర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచ్‌లు చింతల శ్వేత-సుమన్, తొట్ల లక్ష్మి-ఐలయ్య, తాసీల్దార్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## భూసమస్యల శాశ్వత పరిష్కారంకు కార్యచరణ సిద్ధం చేయండి

**-జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా**

రేగొండ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



మడంలంలోని వివిధ గ్రామాల భూసమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. గురువారం రేగొండ మండలంలో ఉన్న భూసమస్యల పరిష్కారంపై తహశీల్దార్ కార్యాలయంను కలెక్టర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..వివిధ గ్రామాలలో ఉన్న భూసమస్యల వివరాలు స్థానిక తాసీల్దారు ఎండి షర్ఫుద్దీన్‌ను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చేపట్టాల్సి న చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. మండలంలోని భూసమస్యలపై త్వరలో ప్రత్యేకంగా ప్రజావాణీ లాంటి కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి రెండు నెలల సమయంలో వాటిని పరిష్కరించే దిశగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కోన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పున్నం లక్ష్మి, ఎంపిడిఓ, అటవీశాఖ అధికారులు, తాసీల్దార్ సిబ్బంది, ఎంపిఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎఫ్రిల్ 27:

ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని ఎల్కతుర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జె.పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఉద్యోగాలు ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం తప్పించుకొని తిరుగుతున్న వ్యక్తి సురేష్ తోపాటు నలుగురు ఇంతకుముందు 2006లో అరెస్టు కాగా కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకోని తిరుగుతున్నాడని అన్నారు. ముందస్తు సమాచారం మేరకు అదుపులోకి తీసుకుని శనివారం రోజున కోర్టుకు సరేండర్ చేసినట్లు తెలిపారు. ఎస్సైతో పాటుఎ ఏస్ఐ నరసింహారెడ్డి కానిస్టేబుళ్లు తిరుపతి తదితరులు ఉన్నారు.

## అక్రమ తొలగింపుపై చర్యలు తీసుకోవాలి

**కోర్టులో ఉండగా ఎలా కట్టడాలను కూలుస్తారు**

**నాలుగేళ్లుగా ఇంటి పన్ను చెల్లిస్తున్నామని ఆవేధన**

**రాజకీయ వత్తిడితోనే ఇంటిని కూల్చిన అధికారులు**

**అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితుల డిమాండ్**

వరంగల్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 27:

వరంగల్ హంటర్ రోడ్డు సంతోషిమాత ఆలయం వెనకాల నిర్మించిన ఇంటిని ముందస్తు సమాచారం లేకుండా ఉన్నపలంగా కూల్చి వేయడంపై భాధిత కుటుంబాలు కమ్యూనిటీ సంఘం నాయకులు కార్పోరేషన్ అధికారులపై ధ్వజమెత్తారు. గురువారం తమ ఇంటని ప్రహారీ గోడతో సహా కార్పోరేషన్ అదికారులు అక్రమంగా తొలగించారని వరంగల్ మున్సిపల్ కార్యాలయం ప్రధాన మఖద్వారం ముందు ధర్నా నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఉర్సు శివారులోని 656,657,658 సర్వేనుంబర్లోని 300 గజాల స్థలాన్ని కొన్ని సంత్సరాల క్రితమే కొనుగోలు చేశామని అన్నారు. ఈ స్థలంలో ప్రహరీ గోడతో పాటు ఓ ఇంటిని నిర్మించామని అట్టి ఇంటికి మున్సిపల్ అధికారులు 16=8=250బై ఈ ఇంటి నంబర్ ఇచ్చారని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ఇంటి పన్నును కార్పోరేషన్‌కు చెల్లిస్తున్నామని దీనిపై "ఎఫ్.టి.ఎల్ వివాదంలో కోర్టులో కేసు నడుస్తుందని అన్నారు. అలాంటి ఇంటిని ఉన్నపలంగా కార్పోరేషన్ అధికారులు అక్రమంగా తొలగించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఉన్నత అధికారులు విచారణ జరిపి సంభందిత అధికారులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

సిటీ ప్లానర్ వెంకన్న: ఈ విసయంపై మున్సిపల్ అధికారి సిటీ ప్లానర్ వెంకన్నను వివరణ కోరగా సదరు భాదితులకు గౌరవ హైకోర్టు ఆధేశాల మేరకు సెక్షన్ 178.180(1) మున్సిపాల్ ఆక్ట్ 2019 ప్రకారం ముందస్తు నోటీసులు జారీ చేయడం జరిగిందని ఆ తర్వాతనే అక్రమ నిర్మాణం తొలగించడం జరిగిందని తెలిపారు. భాదితులు ఆరోపన ప్రకరాం ఎలాంటి వత్తిళ్లు లేవని మున్సిపల్ అధికారుల నియమాల ప్రకారమే తొలగించడం జరిగిందని తెలిపారు.

కుసుమ సతీష్‌బాబు: రాజకీయ వత్తిడితోనే కూల్చారని వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు ఆరోపించారు. ఏడెనిమిది సంవత్సరాల్లో లేని నియమాలు ఇప్పుడు కార్పోరేషన్ అధికారులకు గుర్తు వచ్చిందా అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్.టి.ఎల్ ఆ ప్రాంతంలో వందల ఇండ్లు భహుల అంతస్తులు నిర్మాణం జరిగాయని వారికెవరికి లేని నియమాలు వీరికే వర్థిస్తాయా అని అన్నారు. నగరంలో అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో ఎన్నో భహుల అంతస్థుల అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే కనిపించవు కానీ ఓ సామన్యుడు నిర్మించుకున్న ఇంటిని మాత్రం తొలగిస్తారా అని ప్రశ్నించారు. బల్దియా అధికారులకు దమ్ముంటే ఎన్నో అక్రమ నిర్మాణాలు ఉన్నాయని వాటిని చూపిస్తే కూలుస్తారా అని సవాల్ విసిరారు. కార్పోరేటర్‌కు స్థానిక ఎమ్మెల్యేకు తెలియకుండా ఇలాంటి అక్రమాలు జరగవని ఎవరి డైరెక్షన్‌లో కూలుస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# రెడ్యానాయక్ హామీ హుళ్లక్కేనా..?

**-పూరిగుడిసెల్లో జర్నలిస్టులు -పై కప్పు కురిసి కంటికి కునుకులేదు-దిక్కుతోచని స్థితిలో కన్నీరు పెట్టుకున్న వెంకన్న**


కురవి, ఏప్రిల్27, ప్రభాతవార్త

మండలానికి చెందిన పాత్రికేయులపై వివక్ష చూపుతూ కొంతమంది జర్నలిస్టులకు,రాజకీయ నాయకులకు ఇంటి స్థలాలతోపాటు 15డబుల్‌బెడ్‌రూం గృహాలు మంజూరు చేసి మరికొంతమంది జర్నలిస్టులకు హామి ఇచ్చిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఏడాది గడిచినా మంజూరు చేయకపోవడంతో పూరిగుడిసెల్లో జీవిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు జర్నిలిస్టుల పూడిగూడిసెలు ధ్వంసం అయ్యాయి. మోద్గులగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ చెన్నూరు వెంకన్న నివాసం ఉంటున్న



పూరిగుడిసె ఈదురుగాలులకు పై కప్పు లేచింది. దీంతో గుడిసె నుండి కురుస్తున్న వర్షానికి తలదాచుకోవడానికి చోటులేక చిన్నపిల్లలను కాపాడుకోవడానికి గొడుగులు పెట్టి కంటిమీద కునుకులేకుండా వర్షం నుండి తన బార్యపిల్లలను కాపాడుకున్నాడు. అయ్యోఅనే నాదుడే కరువయ్యాడు. దుర్భర జీవితం గడుపుతున్న ఆ జర్నలిస్ట్ గాద చూస్తే కఠినమైన వారైన కన్నీరు పెట్టుకోవాల్సిందే. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ప్రధాతగా పేరున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ గతేడాది క్రితం ఇంటి స్థలంతో పాటు డబుల్‌బెడ్‌రూం మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. నా పరిస్థితి పగవారికి కూడా రావోద్దని కన్నీరు పెట్టుకున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ఆదుకోవాలని జర్నలిస్ట్ వెంకన్న వేడుకున్నాడు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## స్ట్రీట్ వెండర్లపై మోపిన భారాన్ని విరమించుకోవాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఏప్రిల్27, ప్రభాతవార్త

రోజంతా వీదుల్లో చిరువ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించే స్ట్రీట్ వెండర్లపై మోపిన రూ.3600 పన్ను భారాన్ని వెంటనే విరమించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ స్ట్రీట్ వెండర్స్ యూనియన్ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళిలు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని కమీషనర్‌కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సరైన గిరాకి లేక ఆర్థికంగా పలు ఇబ్బందుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరువ్యాపారులు పెట్టుబడికి డబ్బుల్లేక అప్పులపాలవుతున్నారని ప్రభుత్వం స్పందించి స్ట్రీట్ వెండర్‌లకు వడ్డీలేని రుణాలను రూ.లక్ష చొప్పున అందించాలని డిమాండ్‌చేశారు. వారికి గుర్తింపుకార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న, నాయకులు తోట శ్రీను, పులిగుజ్జు వెంకన్న, తోట పుష్ప, కొమ్ము శ్రీను, నిర్మల, లక్ష్మినారాయణ, రామకృష్ణ, రాజు, బాలు, విజయ, ప్రియాంక, ఉమ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్, ఏప్రిల్27, ప్రభాతవార్త



ఓటిటి ప్లాట్‌ఫాం తరహాలో కొత్తతరహా మోసాలు జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. గురువారం ఎస్పి మాట్లాడుతూ.. సినిమాలు రిలీజ్ అయిన కొద్దిరోజుల్లోనే ఓటిటి ప్లాట్‌ఫాంలోకి వస్తున్నాయని ప్రజలు ఓటిటికి అలవాటు పడ్డారని ఇదే అదునుగా చేసుకొని సైబర్ నేరగాళ్ల నేరాలు చేయడానికి కొత్తపంధాను ఎంచుకుంటూ అమాయలకు నుండి డబ్బులు లాగుతున్నారన్నారు. ఓటిటి సబ్‌స్క్రిప్షన్ అయిపోయిందని రెన్యూవల్ చేసుకోవాలని లింక్‌లు పంపించి డబ్బులు లాగుతున్నారన్నారు. చాలామంది అవగాహన లేక మోసపోతున్నారని తగు జాగ్రత్తలు పాటించి అవగాహన పెంచుకోవాలన్నారు. ఎవరైన మోసపోతే ఎన్‌సిఆర్‌పి పోర్టల్ లేదా హెల్ప్‌లైన్‌నెంబర్ 1930కి డయల్‌చేసి దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేస్తే వెంటనే వారి ఖాతాను నిలిపివేసి సొమ్మును రికవరి చేసే అవకాశం ఉంటుందన్నారు.

## సమ్మర్ క్యాంపులు నిర్వహించాలి

మహబూబాబాద్, ఏప్రిల్27, ప్రభాతవార్త



విద్యార్థుల సామర్థ్యం పెంచేందుకు సమ్మర్‌క్యాంపులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. గురువారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 150మంది విద్యార్థులతో సమ్మర్ క్యాంపు నిర్వహణ చేపట్టాలన్నారు. విద్యార్థుల ఆసక్తిని గమనించి ఆయా రంగాల్లో ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయులు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. విద్యార్థుల అభిరుచులను బట్టి తెలివితేటలను పెంపొందించుకునేందుకు క్రీడలు, నృత్యాలు, వ్యాసచరన పోటీలు నిర్వహించాలన్నారు. అందుకు కావాల్సిన భోజన వసతి సౌకర్యాలను సమకూరుస్తామన్నారు. బంజారసేవాసమితి స్పోకెన్ ఇంగ్లీష్‌లోనూ, మ్యాదమెటిక్స్‌లో మెలకువలు నేర్చుకునేందుకు వందేమాతరం ఫౌండేషన్లఉ సిద్ధంగా ఉన్నాయన్నారు. విద్యార్థులకు పాఠశాలలు నిత్య ప్రయోగశాలలుగా తీర్చిదిద్దేందుకు సమ్మర్ క్యాంపులు దోహదం చేస్తాయన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారి రామారావు, వందేమాతరం ఫౌండేషన్ రవీందర్‌రావు, బంజారసేవాసమితి నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

బయ్యారం, ఏప్రిల్27, ప్రభాతవార్త



మండలంలోని గాంధీసెంటర్‌లో బుడియాబాపు సీత్యనాయక్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గురువారం ఈ చలివేంద్రాన్ని తహశీల్దారు రమేష్, ఎంపిడివో చలపతి రావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో రెంటాల బుచ్చిరెడ్డి, వనం రామారావు, వాసిరెడ్డి మన్మధరావు, పట్టాబి రామయ్య, రవి, నవీన్, రాజు, వెంకటేశ్వర్లు, కళింగరెడ్డి, గణేష్, శివరాం, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు



మరిపెడ, ఏప్రిల్27, ప్రభాతవార్త

రైతులు దళారుల చేతిలో మోసపోకుండా గిట్టుబాటు ధర కల్పించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. గురువారం మండలంలోని తండధర్మారం గ్రామంలో ధానయం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతు రాజ్యం తేవాలన్నదే కేసీఆర్ ధృడసంకల్పం అన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఏ గ్రేడ్ రకానికి 2060, సాధారణ రకానికి 2040 ధర కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి జి.వెంకన్న, తహశీల్దారు రాంప్రసాద్, వీరాసింగ్, ఎంపిఎం రాములు, సర్పంచ్‌లు లక్ష్మి, లక్‌పతి, ఆనంద్, బిక్కునాయక్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ 50ను పూర్తి స్థాయిలో అమలుచేయాలి



తల్లాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మిషన్ 50ను పూర్తి స్థాయిలో అమలుచేయాలని ఎంఎస్‌పి జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు కోరారు. గురువారం తల్లాడలో ఎంఎస్‌పి మండల ఇంఛార్జి నల్లగట్ల కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయితీల్లో 50 రోజుల్లో 100 గ్రామకమిటీలు పూర్తి చేయాలని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎస్సీ వర్గీకరణ, రాజ్యాధికారం లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందని, అందుకోసం ప్రతి గ్రామంలో రాజకీయ చైతన్యవంతులుగా తీర్చిదిద్ది భవిష్యత్తు రాజ్యాధికార సాధనకు సిద్ధం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లెపోగు సురేష్, చాట్ల రంజిత్, ఖమ్మంపాటి పుల్లారావు, బొల్లెపోగు కృష్ణ, బొల్లెపోగు రామకృష్ణ, జొన్నలగడ్డ నవీన్, పరిగడపు రాము, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, రాయల సుందరం, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు



మరిపెడ, ఏప్రిల్27, ప్రభాతవార్త

చిన్నారులు పౌష్టికాహారం తీసుకున్నట్లైతే శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెంది వారికి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గుగులోతు సిందూరకుమారి అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారంపురం పాఠశాలలో మున్సిపాలిటి పరిధిలోని 12అంగన్వాడీ సెంటర్‌లు సామూహికంగా ప్రీస్కూల్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ.. జిరో నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు సమతూల్య ఆహారం తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహారంతోపాటు ప్రాథమిక విద్య, ఆటలు, పాటలు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటి కమీషనర్ రాజు, సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, కౌన్సిలర్ లలిత, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## 20 రోజుల్లో కేసు ఛేదించినందుకు కానిస్టేబుల్ బాలాజికి క్యాష్ రివార్డు

తల్లాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

ఓ వివాహిత మహిళ మిస్సింగ్ కేసును 20 రోజుల్లోనే చేదించిన కానిస్టేబుల్ బాలాజిను వైరా ఏసిపి ఎంఎ రెహ్మాన్ క్యాష్ రివార్డుతో అభినందించారు. తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో నాలుగున్నర సంవత్సరాల కాలం నుండి కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బాలాజి బ్లూకోర్ట్స్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల లక్ష్మీపురంకు చెందిన మహిళ ఇంట్లో నుండి వెళ్ళిపోగా పోలీస్‌లు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దీంతో కానిస్టేబుల్ బాలాజీ, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మహిళ ఆచూకీని చాకచాక్యంగా తెలుసుకుని కేసును చేదించడంతో ఏసిపి రెహ్మాన్, సిఐ టి. సురేష్, ఎస్సై పి. సురేష్ బాలాజీను అభినందించారు.

## మంత్రిని కలసి మండలఅభివృద్ధి కమిటీ

తొర్రూరు రూరల్, ఏప్రిల్27, ప్రభాతవార్త

మండలఅభివృద్ధికమిటీ చైర్మన్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, వైస్‌చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డితో



కలసి హైద్రాబాద్‌లోలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును గురువారం మర్యాదపూర్వకంగా కలువడం జరిగిందన్నారు. ఎస్‌డిఎఫ్ ఫెస్ వన్ 25కిటోమీటర్ల మేర ఇంటర్నల్ పైప్‌లైన్‌కు 2.50కోట్లు, డబుల్‌బెడ్‌రూంలకు వెళ్లే దారులకు సిసిరోడ్డు నిర్మాణానికి రూ.1.20కోట్లు, ఇండోర్ స్టేడియం, ట్యాంక్‌బండ్ నిర్మాణానికి రూ.5.80 కోట్లు, తదితర అబివృద్ధి పనులపై సమీక్షించడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తొర్రూరు మున్సిపాలిటీకి రూ.66కోట్ల నిధులతో అభివృద్ధిపథంలో నడిపిస్తుంనందున రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కేటిఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలసిన వారిలో మున్సిపల్ కమీషనర్ సింగారపు కుమార్, ఈఈ రంజిత్‌కుమార్, ఎఈ రంజిత్, మున్సిపల్ ఫ్లోర్‌లీడరన ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్‌లు గుగులోతు శంకర్, నాయకులు దొంగరి శంకర్, నాగరాజు, అనిల్, మణిరాజ్, జంపా, తూర్పాటి రవి తదితరులు ఉన్నారు.

## గ్రామశాఖ అధ్యక్షులుగా బాలకృష్ణ

నెల్లికుదురు, ఏప్రిల్27, ప్రభాతవార్త

మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామశాఖ అధ్యక్షులుగా గుండెబోయిన బాలకృష్ణను ఎమ్మెల్యే ఆదేశానుసారం నియామకం చేసినట్లు మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో పార్టీ బలోపెతం చేయడం కోసం




ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం నూతనంగా గ్రామశాఖ అధ్యక్ష ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉపాధ్యక్షులుగా భూముల శ్రీనివాస్‌ను నియామకం చేయడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ.. పార్టీ బలోపెతం కోసం ఆహోర్నిశలు శ్రమిస్తామని, తమ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి జల్ల వెంకటేష్, సర్పంచ్ అశోక్‌గౌడ్, బత్తిని అనిల్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ దేవెందర్‌రావు, రామారావు, వెన్నాకుల శ్రీనివాస్, ఎండి రెహమాన్, శ్రీనివాస్‌రెడ్డి, ఈశ్వర్, బొమ్మెర అనిల్‌గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

దంతాలపల్లి, ఏప్రిల్27, ప్రభాతవార్త

మండలకేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోఆపరేటివ్ సొసైటి చైర్మన్ సంపెట రాము గురువారం ప్రారంభించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రబీ సీజన్‌లో రైతులకు గిట్టుబాటు అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులు నేరుగా పంటను కొనుగోలు కేంద్రాల వద్దకే తీసుకరావాలని తెలిపారు. తద్వారా మద్దతుధర పొందవచ్చని సూచించారు. అలాగే గున్నెపల్లిలో కూడా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్‌వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు ఓలాద్రి మల్లారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కిషోర్‌కుమార్, సర్పంచ్‌లు రవీందర్, నారాయణ, సోమేశ్వర్, తండ వెంకన్న, రైతులు పాల్గొన్నారు.



## రైతులు కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

నెల్లికుదురు, ఏప్రిల్27, ప్రభాతవార్త

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి రైతులను



కోరారు. గురువారం మండలంలోని రామన్నగూడెం, రత్తిరామ్‌తండా గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఎంపిపి ఎర్రబెల్లి మాధవితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బిక్కునాయక్‌తో కలసి వారు మాట్లాడుతూ.. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్ధతు ధరను పొందాలన్నారు. కాంటాల్లో ఎటువంటి మోసం చేయరాదని అలా జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్‌చైర్మన్ కసనబోయిన విజయ్‌యాదవ్, మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, వైస్‌చైర్మన్ టానునాయక్, మంల వ్యవసాయ అధికారి రవీందర్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, వెంకన్న, వరదయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడే గొడపత్రిక ఆవిష్కరణ

తొర్రూరు రూరల్, ఏప్రిల్27, ప్రభాతవార్త

ప్రపంచ కార్మిక హక్కుల పోరాట దినమైన మేడే ని ఘనంగా వాడవాడల జరుపుకోవాలని ఐఎఫ్‌టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్



కార్మికులు, రిక్షా కార్మికులతో కలసి గొడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో సుమారు 45కోట్ల మంది కార్మిక వర్గపు హక్కులను నాలుగు లేబర్‌కోడ్‌ల పేరుతో కాలరాస్తున్నారని విమర్శించారు. కానీస వేతన చట్టాలు అమలుచేయకపోవడంతో కోట్లాదిమంది అసంఘటిత రంగాల కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల సాధన కోసం కార్మికవర్గం సంఘటితమై వర్గపోరాటాలు నిర్వహిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింత నవీన్, మంగళపల్లి ప్రసాద్, వెంకన్న, లక్ష్మయన, వెంకన్న, రాంమూర్తి, శ్రీరాములు, వెంకటమ్మ, పద్మ, లక్ష్మి, స్వరూప, కార్తీక్, లక్ష్మయ్య, సాయిలు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.




## క్రిష్టయ్య కుటుంబానికి యూత్ కార్యదర్శి పరామర్శ

### క్రిష్టయ్య చిత్రపటానికి శ్రద్ధాంజలి

### కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం

### బిఆర్ఎస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

వెంకటాపూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన మండల బీసీ సెల్ అధ్యక్షులు గుడిగందుల కుమార్ తండ్రి కిష్టయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి




తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారుడు మహ్మద్ అక్బర్ భాషా, బిఆర్ఎస్ కార్యకర్తలు గాజుల రాజనర్సయ్య, మైస కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ గుడిగందుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి.అప్సర్ పాషా

కన్నాయిగూడెం ప్రభాతవార్త:

మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంట నష్టంను కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి.అప్సర్ పాషా, మండల జడ్పిటీసీ నామకరం చందు గాంధీ డిమాండ్ చేశారు. మండలంలో మండల స్థాయి అధికారుల ద్వారా నష్టపోయిన పంటను గుర్తించి ఎకరాంకు రూ.50వేలు నష్టపరిహారం అందించాలని అన్నారు. అలాగే మండలంలో అధికారుల నిర్లక్ష్యం విలయ తాండవం చేస్తుందని వారు అన్నారు. అధికారులు మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సునార్కని రాంబాబు, చింతగూడెం ఉపసర్పంచ్ జంగా కృష్ణ, సింగారం ఉపసర్పంచ్ గడ్డం నాగేష్, మండల యూత్ నాయకులు దుర్గం ప్రభాకర్, చింతగూడెం గ్రామ అధ్యక్షులు వంగల సుమన్, సోషల్ మీడియా జిల్లా కో- కోఆర్డినేటర్ సాంబశివ, దుర్గం బైరు ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి, రైతులు బైరిబోయిన రమేష్, గోస్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి హటావో దేశ్‌కి బచావో

### సిపిఐ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్ రావు

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రవీందర్

ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :

బిజెపి హటావో దేశ్ కి బచావో అనే కార్యక్రమం తో గడపగడపకు సిపిఐ కార్యక్రమం చేపడుతున్నాని సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్‌లు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కార్మికుల తో కలిసి గురువారం గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చి, మనువాద రాజ్యంగం తీసుకువచ్చే సన్నాహాల్లో బిజీగా ఉన్నారని అన్నారు. అందులో భాగంగానే ముస్లీం రిజర్వేషన్లు రద్దు చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి మాట్లాడటం జరిగిందని అన్నారు. ప్రభుత్వ రంగం సంస్థలను ఆదానీ, అంబానీ లకు కట్టబెడుతున్నాని వారు పేర్కొన్నారు. ఇప్పటికే ప్రతీ వస్తువు పై జీఎస్టీ పేరుతో అధిక ధరలు మోపారని, బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలంతా సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాతంగి శ్యాం, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంజె శ్రీనివాస్, కార్మికులు లావుడియా రాములు, జంపయ్య, పైడి, భిక్షపతి, రఘు, నరేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాల విజయవంతానికి సహకరించాలి

గూడూరు, ఏ ప్రిల్ 27, ప్రభాతవార్త

స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో మే 1 నుండి వారం రోజుల పాటు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాల విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని గూడూరు మేజర్ పంచాయతి సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఆలయ కమిటి చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డిలు కోరారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గురువారం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల వివరాలను తెలుపుతూ ముద్రించిన కరపత్రాలను ఆలయ కమిటి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో బ్రహ్మోత్సవాల నిర్వహణకు అవసరమైన నిధుల సేకరణకు కార్యాచరణపై మాట్లాడారు. విరాళాల సేకరణతో పాటు బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించిన ప్రతి పనికి భాధ్యులను ఎంపిక చేసి వారికి పలు సూచనలు చేసారు. వచ్చే నెల 1 నుండి 7 వరకు జరిగే బ్రహ్మోత్సవాలను ప్రతి సంవత్సరం మాదిరిగానే ఘనంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరు వారివారి సేవలను, సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ స్వామి సేవా సమితి ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి బెల్లయ్యనాయక్ పరామర్శ



కేసముద్రం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

కేసముద్రం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ మండల ఎస్‌సి సెల్ మాజీ అధ్యక్షుడు కొండేటి కళ్యాణ్‌కుమార్ నాలుగు రోజుల క్రితం మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను గురువారం ఏఐసిసి ఆదివాసీ వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షుడు మేకల వీరన్న సహకారంతో రూ.5వేల ఆర్థిక సాయంతో పాటు బియ్యం బస్తాలు కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ, రాష్ట్ర కార్యదర్శులు హరినాయక్, భీమానాయక్, వెంకట్‌నాయక్, విష్ణునాయక్, కనుకుల రాంబాబు, ఎస్‌కె పాషా, ఎండి యాసిన్, వినోద్‌నాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బి సబ్‌డివిజన్‌గా గూడూరు

గూడూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

ఆర్అండ్‌బి సబ్‌డివిజన్ కేంద్రంగా గూడూరు మండల కేంద్రం ఉండనుంది. ఈ దిశగా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు చర్యలు చేపడుతున్నారు. గూడూరు, కేసముద్రం, కొత్తగూడ, గంగారం మండలాల పరిధితో ఈ సబ్‌డివిజన్ ఏర్పాటు కానుంది. గూడూరు మండల కేంద్రంలో సబ్‌డివిజన్ కార్యాలయ ఏర్పాటుకు కూడా అధికారులు ప్రయత్నాలు చేపట్టారు. వారం రోజుల్లో ఇక్కడ కార్యాలయం ప్రారంభించాలన్న లక్ష్యంతో అందుకు అవసరమైన భవన సముదాయం కొరకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. గతంలో మహబూబాబాద్ సబ్‌డివిజన్ పరిధిలో ఉన్న గూడూరు ఇప్పుడు సబ్‌డివిజన్ కేంద్రంగా ఏర్పాటవుతున్నది. ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్‌తో పాటు ముగ్గురు ఎఇలు సబ్‌డివిజన్ పరిధిలో తమ సేవలందించనున్నారు. రాష్ట్రంలో నూతన జిల్లాల ఏర్పాటు ప్రక్రియ తర్వాత కొన్ని మండల కేంద్రాలు వివిధ శాఖల సబ్‌డివిజన్ కేంద్రాలుగా అభివృద్ధి చెందాయి. ఈక్రమంలో ఇప్పటికే గూడూరులో అటవీ, విద్యుత్, ఐబి, పిఆర్ సబ్‌డివిజన్‌లు కొనసాగుతుండగా కొత్తగా ఆర్అండ్‌బి వీటికి జతకానుంది.

## వివాహానికి ఆర్థికసాయం అందజేత



గూడూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మండలంలోని చక్రుతండాలో నిరుపేద కుటుంబంలో జరిగిన వివాహ వేడుకకు ఆ గ్రామ సర్పంచ్ తనయుడు ఆర్థికసాయమందించాడు. తండాకు చెందిన నిరుపేద వితంతు మహిళ బోడ లక్ష్మి తన కూతురు వివాహం చేస్తుండగా తండా సర్పంచ్ బానోతు మంగాబాలాజీనాయక్ తనయుడు చందన్‌నాయక్ రూ.5వేల ఆర్థికసాయమందించాడు. కాగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న తండా పెద్ద మనుషులు చందన్‌నాయక్‌ను అభినందించారు.

## కేసముద్రం తహసిల్దార్‌గా సాంబశివుడు



కేసముద్రం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

కేసముద్రం తహసిల్దార్‌గా అదే కార్యాలయంలో డిటిగా పని చేస్తున్న పులి సాంబశివుడుకు పూర్తి అదనపు భాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. ఈమేరకు గురువారం ఆయన తహసిల్దార్‌గా భాధ్యతలు చేపట్టారు. కేసముద్రం తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఫరీదొద్దీన్ ఈనెల 19న గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం ఆ పోస్టు ఖాళీగా ఉండడంతో డిటి సాంబశివుడును పూర్తి అదనపు భాధ్యతల తహసిల్దార్‌గా నియమించారు.

## కలవల వాసికి డాక్టరేట్



కేసముద్రం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మండలంలోని కలవల గ్రామానికి చెందిన గాడిపెల్లి ప్రకాష్ రాజస్థాన్‌లోని ఓపిజెఎస్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందాడు. గ్రామానికి చెందిన గాడిపెల్లి చంద్రయ్య, ప్రమీల కుమారుడైన ప్రకాష్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో ఫిజికల్ అండ్ కెమికల్ అనాలసిస్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ అనే అంశంపై భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపాడ్ ప్రాంతంలోని కొన్ని ఎంపిక చేసిన గ్రామాల్లో రిసెర్చ్ చేసి సమర్పించిన థీసిస్‌కు ఆయనకు డాక్టరేట్ లభించింది. డాక్టరేట్ సాధించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రకాష్ తన కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఇఎన్‌టిపై ఆశా వర్కర్లకు శిక్షణ



గూడూరు, ఏ ప్రిల్ 27, ప్రభాతవార్త

చెవి, ముక్కు, గొంతు, నోరు భాగాలకు సంబంధించిన వ్యాధులపై, వాటిని గుర్తించి అత్యవసర సమయంలో వైద్య చికిత్సకై తరలించడం వంటి అంశాలపై అవగాహన కలిగించేందుకు మూడు మండలాల పిహెచ్‌సిల పరిధిలోని ఆశ వర్కర్లకు మూడు రోజుల శిక్షణా శిబిరం ఏర్పాటు చేసారు. మండలంలోని భూపతిపేట రైతువేదికలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని డిప్యూటీ డిఎంహెచ్‌ఓ అంబరీష గురువారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు శిక్షణా శిబిరంలో ఇఎన్‌టి గురించి వివరించే విశయాలను ఆశ వర్కర్లు అర్థం చేసుకొని తమ ప్రాంతాలలో ఈ వ్యాధుల బారిన పడిన వారికి తమ సహాయ సహకారాలు అందించాలని ఆయన ఆశ వర్కర్లను కోరారు. గూడూరు, తీగలవేణి, కొత్తగూడ, గంగారం, కోమట్లగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పని చేస్తున్న ఆశ వర్కర్లకు నిర్వహిస్తున్న ఈ శిబిర ప్రారంభ కార్యక్రమంలో డిపిహెచ్‌ఎన్ మంగమ్మ, హెచ్ఇఓ లోక్యానాయక్, హేమలత, మేరీనా, రత్నకుమారి, అన్నమేరి పాల్గొన్నారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



గూడూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మండలంలోని గూడూరు, అయోధ్యాపురం, నాయకపల్లి, బొద్దుగొండ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిపి సుజాతమోతీలాల్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసింలు గురువారం ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతుధర పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నూనావత్ రమేష్‌నాయక్, తులసిరాం, ముక్కా లక్ష్మణ్‌రావు, ఎం.శిరేఖ, ఎంపిటిసి నూకల రాధికసురేందర్, ఎంపిడిఓ రోజారాణి, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎపిఎం రవీందర్, సిసి కందిక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విఓఎల సమ్మెకు బిఎస్‌పి సంఘీభావం



గూడూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

గూడూరులో కొనసాగుతున్న ఐకెపి విఓఎల నిరవధిక సమ్మెకు బిఎస్‌పి సంఘీభావం తెలిపింది. ఈమేరకు గురువారం బిఎస్‌పి జిల్లా కార్యదర్శి దార ప్రసాద్‌రావుతో పాటు ఆ పార్టీ నాయకులు సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు పలికారు. విఓఎల డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా గూడూరు మండల విఓలు కూడా ఈనెల 17 నుండి నిరవధిక సమ్మె గురువారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. తమ సమ్మెలో భాగంగా రోజుకొక రకంగా నిరసన తెలుపుతున్న విఓఎలు గురువారం కొద్ది సేపు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ గోడు పట్టించుకోవాలని కోరారు.

## రైతులు అధైర్యపడొద్దు.. ప్రభుత్వం అండగా ఉంది..

### జిల్లా కలెక్టర్ శశాంక

కురవి, ఏప్రిల్27, ప్రభాతవార్త

అకాల వర్షానికి పంటనష్టపోయామని రైతులు ఆత్మ ధైర్యాన్ని కోల్పోవద్దని, ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ కె.శశాంక స్పష్టం చేశారు. గురువారం మండలంలోని సుదనపల్లి గ్రామంలో పర్యటించి అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, మామిడి పంటలను రైతులు, సంబంధిత వ్యవసాయ అధికారులతో కలిసి సందర్శించారు. మొక్కజొన్న పంట కోల్పోయిన నాగయ్య కలెక్టర్‌కు వివరిస్తూ నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని మొక్కజొన్న వేశానని అకాల వర్షంతో మొత్తం పంట నష్టపోయానని వాపోయాడు. అదేగ్రామంలోని మామిడితోట రైతు గాండ్ల వెంకన్న నేలరాలిన మామిడికాయలను కలెక్టర్‌కు చూపిస్తూ లక్షన్నర పెట్టుబడిపెట్టగా రెండు లక్షలు వస్తాయని ఆశించానని రెండు రోజుల్లో పంట విక్రయాలు ఉండగా చేతికొచ్చిన పంట నెలరాలిపోయిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అకాల వర్షాలకు ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్లముందే కోల్పోవడం బాధాకరం అన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు ఎవరు ఏమి చేయలేమని రైతులు ఎట్టిపరిస్థితుల్లో అధైర్యంగా ఉండరాదని ఆత్మవిశ్వాసంతో ఉండాలన్నారు. నష్టపరిహారం అందేలా కృషిచేస్తామన్నారు. కలెక్టర్ వెంట వ్యవసాయశాఖ అధికారి ఛత్రునాయక్, ఉద్యానవనశాఖ అధికారి సూర్యనారాయణ, తహశీల్దారు ఇమ్మానియేల్, ఇతర అధికారులు ఉన్నారు.



## దండాకారణ్యం వదిలి జనవాసం లోకి

### దశాబ్ద కాలం తర్వాత మావోయిస్టు సిద్ధాంతలు వదిలి భార్యతో కలిసి వరంగల్ పోలీసుల ఎదుట లొంగుబాటు

### సిద్ధాంతాలు నచ్చక తిరిగి జనజీవన స్రవంతిలోకి

### వివరాలు వెల్లడించిన వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్




వరంగల్ క్రైం ప్రభాతవార్త ఎప్రిల్ 27:

నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన దంపతులు కాసరనేని రవికుమార్, మడివి సోమిడి లు దండాకారణ్యం వదిలి జనవాసాల బాట పట్టారు. దశాబ్ద కాలం తర్వాత మావోయిస్టు సిద్ధాంతలు నచ్చక నూతన జీవితానికి శ్రీకారం చుట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన వీరి ప్రస్థానంకు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఎదుట లొంగిపోయి స్వస్తిపలికారు. అనంతరం సిపి తెలిపిన వివరాల ప్రకారం కాసరనేని రవికుమార్ స్వగ్రామంలో పదవ తరగతి వరకు చదివి ఇంటర్ మొదటి సంవత్సరం మధ్యలోనే ఆపివేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రెడ్ యూనిమన్లో చేరాడు. కొద్ది రోజులకే కొత్తగూడెం కార్మిక సంఘం అధ్యక్షుడిగా పట్టణ విభాగం పి.డి.ఎస్.యు అధ్యక్షుడిగా ఖమ్మం జిల్లా సభ్యుడిగా పలు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడు. 2016 సంవత్సరంలో మావోయిస్టుల సిద్ధాంతాలకు ఆకర్షితుడై మావోయిస్టు పార్టీ సభ్యుడిగా చేరి చర్ల ఏరియా కమాండర్ గా 2017లో మావోయిస్టు పార్టీ మణుగూరు ఎల్.ఓ.ఎస్ ఏసియం మడవి సోమిడి అలియాస్ కల్పనను వివాహం చేసుకున్నాడు. వీరిరువురు మావోయిస్టు పార్టీ నాయకులు, దళ సభ్యులతో కలిసి ఛత్తీస్‌ఘడ్, ఖమ్మం సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులతో జరిగిన ఎదురు కాల్పులు, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసం, పోలీసు స్టేషన్లు, పోలీస్ పికెట్లు, పోలీసులు ప్రజాప్రతినిధులపై పాల్పడిన సంఘటనల్లో రవికుమార్ పై ఐదు లక్షలు మడివి సామిడి పై నాలుగు లక్షల రూపాయల రివార్డును ప్రకటించింది. ప్రస్తుత రోజుల్లో మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చకపోవడంతో పాటు, పార్టీపై ప్రజల నమ్మకం సన్నగిల్లడంతో కల్పి స్వేచ్ఛగా జీవనం గడపాలనే ఆలోచనతో ఈ మావోయిస్టు దంపతులు లొంగిపోవడం జరిగింది.

## మున్సిపాలిటీ నిధులపై భగ్గుమన్న కౌన్సిలర్‌లు

### అభివృద్ధి పనుల్లో ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలు

### జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్‌లు



మహబూబాబాద్, ఏప్రిల్27, ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటీ నిధులపై వార్డుకౌన్సిలర్‌లు ఒక్కసారిగా భగ్గుమన్నారు. అభివృద్ధి నిదుల్లో ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని మున్సిపాలిటీకి చెందిన పలు వార్డు కౌన్సిలర్‌లు విమర్శించారు. గురువారం సంబంధిత విషయంపై జిల్లా కలెక్టర్ కె.శశాంకకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ మహబూబాబాద్ మున్సిపాలిటీకి 50కోట్ల నిధులు కేటాయించారని, అందులో భాగంగా ప్రతి వార్డుకు రూ.1కోటి కేటాయించాలని, విలీన గ్రామాలకు, శివారు కాలనీల వార్డులకు అదనంగా నిధులు కేటాయించాలని అన్నారు. సుమారు మూడు సంవత్సరాలుగా వచ్చిన 14,15వ ఆర్థిక సంఘం నిధులుగాని, పట్టణ ప్రగతి నిధులు గాని ప్రత్యేక నిబంధనలు ఉన్న క్రమంలో వార్డుల్లో నెలకొని ఉన్న మౌళిక, ప్రధాన సమస్యలైన రోడ్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణ పనులు అతి స్వల్పంగా, నామమాత్రంగానే జరిగాయన్నారు. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ 2022-23 బడ్జెట్ సమావేశంలో కూడా ఈ అంశాన్ని తమ దృష్టికి తేగా సానుకూలంగా స్పందించారన్నారు. అదేవిధంగా ప్రతి వార్డుకు 50లక్షల చొప్పున కేటాయింపు పనుల పేరిట నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ స్థానిక వార్డు కౌన్సిలర్‌లను, కనీసం ప్రొటోకాల్ కూడా పాటించకుండా మా వార్డుల్లో మమ్మలను పిలువకుండా ఎమ్మెల్యేకు సంబంధించిన వ్యక్తులతో కలిసి వార్డుల్లో పర్యటిస్తున్నారని ఆరోపించారు. ఇది ఇలా ఉండగా సొంతపార్టీలో ఉన్న మేము లేనట్లుగా వ్యవహరించడం బాధకరంగా ఉందన్నారు. మూడెళ్లుగా ప్రజలకు సమాధానం చెబుతూ వచ్చిన మేము ఎంఎల్ఏ ఏకపక్ష వైఖరి, చైర్‌పర్సన్, కమీషనర్ ఇతర అధికారుల తీరుతో తీవ్ర మనస్థాపానికి గురయ్యామన్నారు. వీటన్నింటిని లోతుగా, సమగ్రంగా పరిశీలన చేసి విచారణ జరిపి కౌన్సిలర్‌కు తగు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కాంగ్రెస్‌ఫ్లోర్‌లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి, సిపిఐ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, సిపియం ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య, బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు ఎడ్ల వేణు, దండెబోయిన బుజ్జి వెంకన్న, బానోత్ హరిసింగ్, బిఆర్ఎస్ కో ఆప్షన్ సభ్యుడు నిమ్మల శ్రీను, కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్‌లు భూక్య శ్రీను, పోతురాజు రాజు, తాళ్లపల్లి జగన్, భూక్య సునిత, కోడి నాగలక్ష్మి, సిపిఐ కౌన్సిలర్ బి.నీరజరెడ్డి, సిపియం కౌన్సిలర్ బానోత్ పద్మలు ఉన్నారు.

## సిఎంఆర్ ధాన్యంపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ

### అక్రమాలకు పాల్పడుతున్న కొంత మంది మిల్లర్లు

### అక్రమార్కుల ఖాతాలోకి రూ. 18 కోట్ల ధాన్యం

### అక్రమాల ఖాతాలో సాయి సహస్ర, శ్రీ దుర్గ రైస్ మిల్లర్లు

### అవినీతిపరు లపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి



ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలో కస్టం మిల్లింగ్ రైస్ ధాన్యం కేటాయించిన మిల్లర్లపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఎప్పటికప్పుడు మిల్లులను తనిఖీ చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడతో కొంత మంది మిల్లర్లు పలు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. సిఎంఆర్ ధాన్యం కొనుగోలు చేసిన జిల్లాలోని కొంత మంది మిల్లర్లు ధాన్యం డ్యామేజీ అయిందనే కుంటి సాకుతో కోట్లాది రూపాయల ధాన్యం వక్ర మార్గంలో అమ్ముకొని సొమ్ముచేసుకున్నారు. ఇలాంటి కొంత మంది రైస్ మిల్లర్ల కారణంగా జిల్లాలో ఎంతో నిబద్ధతతో సిఎంఆర్ చేస్తున్న మెజార్టీ రైస్ మిల్లర్లు సైతం అపవాదు మోయాల్సి వస్తుంది. అయితే నిజంగా వర్షానికి గాని మరే కారణాల వలన ధాన్యం డ్యామేజీ అయిన వారు ప్రభుత్వం ఇచ్చిన గడువు లోగా సిఎంఆర్ బకాయిలను ప్రభుత్వానికి అందజేశారు.. జిల్లాలో ప్రధానంగా రెండు రైస్ మిల్లుల యజమానులు మాత్రం కావాలనే ఉద్దేశ్య పూర్వకంగా ధాన్యం డ్యామేజీ అయిందనే కుంటి సాకుతో కోట్లాది రూపాయల విలువచేసే సిఎంఆర్ ధాన్యం అమ్ముకున్నారు. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన సాయి సహస్ర రైస్ మిల్లు సుమారు 12 కోట్లు, మంగపేట మండలం బోరు నర్సాపూర్ గ్రామానికి చెందిన శ్రీ దుర్గ రైస్ మిల్లు రూ. 7 కోట్ల 26 లక్షల విలువ చేసే ధాన్యం అక్రమంగా అమ్ముకున్నారు. ఈ విషయం పై అధికారులకు ఆలస్యంగా సమాచారం ఉండటం, అప్పటికే చెరువుల నీళ్లు చెరువెనుక పడిన చందంలా, చేతులు కాలాక ఆకులు పట్టుకున్న వైనంలా వ్యవహరించడం పై పలువురు విమర్శిస్తున్నారు. ములుగు జిల్లాలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య రైతులకు మేలు చేసే దిశగా గత సంవత్సరం నుండి చర్యలు తీసుకుంటున్నారు. ఈ విషయంలో జిల్లాలోని సిఎంఆర్ కేటాయించబడిన మిల్లర్లు నిబంధనల మేరకు వ్యవహరిస్తూ రైతుల ధాన్యం కొనుగోలు వ్యవహారంలో ఎలాంటి కోతలు లేకుండా చూస్తున్నారు. గతంలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ధాన్యం తూకం వేసే సమయంలో తాలు, తేమ అధికంగా ఉందనే సాకుతో ఎక్కువ తూకం పెట్టించి అధికంగా ఉన్న ధాన్యంను వారు అమ్ముకొని సొమ్ము చేసుకునే వారు. జిల్లాలోని ఆయా మండలాల రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన మిల్లులకు సరఫరా జరిగేది. ఇదే అదనుగా మిల్లర్లు రైతుల ధాన్యం క్వింటాలుకు 3 కిలోల నుండి 8 కిలోల వరకు కటింగ్ చేసేవారు. దానికి ఒప్పుకున్న రైతుల ధాన్యం మిల్లులో దిగుమతి చేసుకునే వారు. ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మిల్లర్ల వ్యవహారంపై వార్త దిన పత్రికలో పతాక శీర్షిక కథనాలు ప్రచురితమయ్యాయి. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ గత సంవత్సరం నుండి మిల్లర్ల సహకారంతో రైతులకు అన్యాయం జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన రైతుల ధాన్యంలో కిలో కూడా కటింగ్ లేకుండా వడ్లను దిగుమతి చేసుకున్నారు. అటు జిల్లా కలెక్టర్, ఇటు రైస్ మిల్లర్ల చొరవతో ధాన్యం కొనుగోలు సజావుగా జరగడం, ఎలాంటి కోతలు లేకుండా ఉండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటి నుండైనా సంబంధిత అధికారులు మిల్లులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ ధాన్యం నిల్వలు ఉన్నాయా లేవా అనే కోణంలో దృష్టిసారిస్తే అవకతవకలు జరుగకుండా ఉంటుంది.

### అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య



సిఎంఆర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలపై, రైస్ మిల్లులపై సివిల్ సప్లై అధికారులు అప్రమత్తంగా ఉండాలని రైతు బంధు సమితి ములుగు జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య తెలిపారు. ధాన్యం కేటాయించిన మిల్లర్లు స్టాకు సరిగా మెయింటేన్ చేస్తూ, సిఎంఆర్ బియ్యం సకాలంలో ప్రభుత్వానికి ఇవ్వాలని ఆయన సూచించారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని ఆయన పేర్కొన్నారు. అవినీతికి పాల్పడిన రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు పెట్టి, అవసరమైతే ఆస్తులు జప్తు చేయాలని ఆయన తెలిపారు.

## చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం

### ఐటీడీఏ పీవో అంకిత్

గోవిందరావుపేట ప్రభాతవార్త:

చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఐటీడీఏ ద్వారా నిరంతరం ప్రోత్సహిస్తున్నట్లు పీఓ అంకిత్ తెలిపారు. గురువారం మండలంలోని మొద్దుల గూడెం గ్రామంలో సమ్మక్క సారక్క జేఎల్‌జీ సభ్యులకు సెంట్రింగ్ యూనిట్ మంజూరు కాగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఓ అంకిత్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పేద గిరిజనుల అభివృద్ధిని ప్రోత్సహించడం కోసం ఐటీడీఏ ఏటూరునాగారంకు సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) పథకాలను మంజూరు చేసిందన్నారు. దీని ప్రకారం ఐటీడీఏ ఏటూరునాగారం ద్వారా సమ్మక్క సారక్క జాయింట్ లయబిలిటీ గ్రూప్‌కు సెంట్రింగ్ యూనిట్‌ను మంజూరు చేసింది. మొత్తం యూనిట్ ఖర్చు రూ.39.50లక్షలు, బ్యాంక్ భాగం 30% రూ.11.85లక్షలు, బెనిఫిషియరీ కాంట్రిబ్యూషన్ పోర్షన్ 10% రూ.3.95లక్షలు, సబ్సిడీ పోర్షన్ 60% రూ.23.70 లక్షలు మీఈజు కార్యక్రమం కింద సెంట్రింగ్ యూనిట్ ఏర్పాటు కోసం గ్రూప్ సభ్యులకు విడుదల చేశారు. సెంట్రింగ్ మెటీరియల్ నిల్వ చేయడానికి షెడ్ ఏర్పాటు కోసం గ్రూప్ అభ్యర్థించారు. వ్యాపారానికి భవనాల నిర్మాణ సమయంలో వ్యాపారంలో మద్దతు కోసం సంబంధిత గిరిజన సంక్షేమ ఇంజనీర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇర్ప విజయ, ఇర్ప నర్సమ్మ, సూరబాక సుగుణ, వాసం ఈశ్వరమ్మ, సనప సమ్మక్క, వాసం నర్మద పాల్గొన్నారు.

